



బాపట్ల.. చారిత్రక ప్రసిద్ధి

బాపట్ల.. చారిత్రక ప్రసిద్ధి చెందింది. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి రాజకీయ చైతన్యం బాపట్ల సొంతం. ప్రథమాంధ్ర మహాసభలకు బీజం పడింది ఇక్కడే. చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా అంటూ ఉర్రూతలూగించిన గేయ రచయిత వేములపల్లి శ్రీకృష్ణకు బాపట్ల ఓటర్లు పట్టం కట్టి అసెంబ్లీలో తమ వాణిని వినిపించారు. ఇక్కడి నుంచి కోన ప్రభాకరరావు గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, స్పీకర్‌గా సేవలందించారు. అంతేగాక గవర్నర్ పదవిని కూడా అందుకున్నారు. తండ్రి బాటలో ఆయన తనయుడు కోన రఘుపతి బాపట్లలో గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టి ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రశాంతతకు నెలవుగా.. ఆధ్యాత్మికశోభకు నిలయంగా.. విద్యల కాణాచిగా.. వ్యవసాయంలో ఎన్నో నూతన ఆవిష్కరణలకు వేదికగా.. తీర ప్రాంత భద్రతలో తలమానికంగా నిలిచిన ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ కొలువైన బాపట్ల జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక తొలిసారి అసెంబ్లీ నియోజక వర్గానికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో జిల్లా కేంద్రంలో పట్టు నిలుపుకునేందుకు ప్రధాన పార్టీలన్నీ సర్వశక్తులు ఒడ్డుతూ గెలుపుకోసం ప్రయత్నిస్తున్నాయి.

- రాజకీయ చైతన్యం భావపురి సొంతం
- ప్రథమాంధ్ర మహాసభలకు బీజం ఇక్కడే
- నియోజకవర్గంలో ఇప్పటికి 15 సార్లు ఎన్నికలు
- స్వాతంత్ర్య సమరయోధుడిగా ఖ్యాతికెక్కిన మంతెన

బాపట్ల నియోజకవర్గంలో..

మొత్తం ఓట్లు :	1,89,514
పురుషులు :	92,089
మహిళలు :	97417
ఇతరులు :	8

సం.	విజేత	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ	మెజార్టీ
1952	వేములపల్లి శ్రీకృష్ణ	సీపీఐ	ఎస్.వెంకట్రాజు	కాంగ్రెస్	2379
1955	ఎం.వెంకటరాజు	కాంగ్రెస్	వి.శ్రీకృష్ణ	సీపీఐ	7969
1962	కె.కోటేశ్వరరావు	స్వతంత్ర	ఎం.సత్యవతి	కాంగ్రెస్	1210
1967	కోన ప్రభాకర్‌రావు	కాంగ్రెస్	కె.వెంకటేశ్వరరావు	సీపీఎం	15,227
1972	కోన ప్రభాకర్‌రావు	కాంగ్రెస్	ముప్పలనేని శేషగిరిరావు	స్వతంత్ర	2289
1978	కోనప్రభాకర్‌రావు	కాంగ్రెస్	ముప్పలనేని శేషగిరిరావు	జనతా	189
1983	సి.విజయరామరాజు	టీడీపీ	కోన ప్రభాకర్‌రావు	కాంగ్రెస్	29,432
1985	ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు	టీడీపీ	ఎం.వి.ఎస్.రాజు	స్వతంత్ర	18,027
1989	చీరాల గోవర్ధన్‌రెడ్డి	కాంగ్రెస్	పి.అచ్చుతరామరాజు	టీడీపీ	15,583
1994	ముప్పలనేని శేషగిరిరావు	టీడీపీ	కత్తిపద్మారావు	బీఎస్‌పీ	41,494
1999	మంతెనఅనంతవర్మ	టీడీపీ	ముప్పలనేని శేషగిరిరావు	కాంగ్రెస్	13,845
2004	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	మంతెన అనంతవర్మ	టీడీపీ	15,569
2009	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	చీరాల గోవర్ధన్‌రెడ్డి	టీడీపీ	1363
2014	కోన రఘుపతి	వైసీపీ	అన్నం సతీష్‌ప్రభాకర్	టీడీపీ	5813
2019	కోన రఘుపతి	వైసీపీ	అన్నం సతీష్ ప్రభాకర్	టీడీపీ	15,192

బాపట్ల నియోజకవర్గంలో సామాజిక వర్గాల వారీగా ఓటర్ల అంచనా

రెడ్డి	43,000
ఎస్సీ(మాదిగ)	4,000
ఎస్సీ(మాల)	38,000
ముస్లీ	13,800
కాపు	15,000
కమ్మ	8,000
యాదవ	19,000
గౌడ	9,000
రజక	4,000
వైశ్య	5,000
ఎస్టీ	10,000
మత్స్యకార	5,000
బ్రాహ్మణ	3,500
క్షత్రియులు	4,000
ఇతరులు	8,214

నియోజకవర్గ ముఖచిత్రం



బాపట్ల, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ఆటుపోట్లతో నిండిన సముద్ర తీర ప్రాంత నియోజకవర్గమైన బాపట్ల ప్రజలు ప్రశాంతత మారుపేరుగా నిలిచారు. వివాదాలకు దూరంగా సామరస్యంగా మెలిగే ప్రజలు రాజకీయ చైతన్యం కలిగి ఉంటారు. బాపట్లకు ఎంతో చారిత్రక ప్రసిద్ధి ఉంది. స్వాతంత్ర్య ఉద్యోమంలో ఎన్నో పోరాటలకు బాపట్ల వేదికగా నిలిచింది. రాజకీయంగా కూడా ఎంతో చైతన్యం కలిగిన ప్రాంతంగా బాపట్ల ప్రసిద్ధి చెందింది. స్వాతంత్ర్య సమరయోధుడిగా ఖ్యాతికెక్కిన మంతెన వెంకటరాజు 1955లో కాంగ్రెస్ తరపున అసెంబ్లీలో అడుగుపెట్టారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ పుట్టింది ఇక్కడే.

నియోజకవర్గ ప్రస్థానం.. చరిత్ర

1794లోనే బాపట్ల తాలూకాగా ఏర్పడింది. జిల్లా ఏర్పాటు వరకు బాపట్ల తెనాలి రెవెన్యూ డివిజన్‌లో ఉండేది. 2022లో జిల్లాగా ఏర్పడ్డాక రెవెన్యూ డివిజన్‌గా అవతరించింది. బాపట్ల నియోజకవర్గ పరిధిలో బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలు ఉన్నాయి. బాపట్ల మండల పరిధిలో 28 గ్రామాలు ఉండగా, కర్లపాలెం పరిధిలో 20, పిట్టలవానిపాలెం మండల పరిధిలో 14 గ్రామాలు ఉన్నాయి. ఇక బాపట్ల ఎన్నో చారిత్రక పోరాటాలకు, ఉద్యమాలకు వేదికగా నిలిచింది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన ఉద్యమాలలో హరిజనులకు దేవాలయ ప్రవేశం, మంచినీటి బావుల ఏర్పాటు, వితంతు వివాహాలు బాపట్ల నుంచి మంతెన వెంకటరాజు శ్రీకారం చుట్టారు. దీంతో బాపట్ల పేరు బ్రిటీష్ వారి హయాంలోనే జాతీయ స్థాయిలో మారుమోగింది. ప్రథమాంధ్ర మహాసభలకు బీజం పడింది కూడా ఇక్కడే. 1913 మేలో నిర్వహించిన ఈ సమావేశాలకు బాపట్ల టౌన్‌హాలు వేదికగా నిలిచింది. 1916లో హోంరూల్ ఉద్యమంపై బ్రిటీష్ దమన నీతిని వ్యతిరేకిస్తూ భారీ సభ నిర్వహించారు.

వరి, ఆక్వాతో పాటు మత్స్యకారులు..

వ్యవసాయంగా ఈ ప్రాంతం ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడి ఉంది. బాపట్ల మండల పరిధిలో ఎక్కువగా వరి సాగు చేస్తుండగా, కర్లపాలెం మండల పరిధిలో ఆక్వా సాగు ఎక్కువగా జరుగుతుంది. సముద్ర తీర ప్రాంతం ఎక్కువగా ఉండడంతో చేపల వేటపై ఆధారపడి బతుకీడ్చే మత్స్యకారుల సంఖ్య గణనీయంగానే ఉంది. ఆక్వారంగానికి సంబంధించి హేచరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఎక్కువగా ఉండడంతో వేల మందికి ఉపాధి కల్పిస్తున్న రంగంగా ఆక్వా ఉంటోంది. ఏటా వేలకోట్ల టర్నోవర్ ఆక్వా రంగం మీదే ఆధారపడి జరుగుతుంటోంది.

తుఫాన్ల బెడద..

సుదూర సముద్ర తీర ప్రాంతం బాపట్ల పరిధిలో ఉండడంతో ఈ ప్రాంతానికి తుఫాన్ల బెడద ఎక్కువే. ఇప్పటి వరకు ఐదు భారీ తుఫాన్లు బాపట్ల పరిసరాల్లో తీరం దాటినట్లు సమాచారం. తాజాగా మిచౌంగ్ తుఫాన్ బాపట్ల సమీపంలోనే తీరం దాటింది. అందుకే తుఫాన్ సంకేతాలు కనబడిన ప్రతిసారి ఈ ప్రాంత పరిధిలోని రైతులు వణికిపోతుంటారు.

పర్యాటకంగా.. ఆధ్యాత్మికంగా..

బాపట్ల సూర్యలంక సముద్ర తీరానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కార్తీకమాసంలో అయితే లక్షల్లో భక్తులు సముద్ర స్నానానికి పోటెత్తుతారు. దీంతో ఆటవిడుపు కేంద్రంగా బాపట్ల ప్రసిద్ధికెక్కింది. తీరంలో ఉన్న సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ తీరం అందాలకు మరింత వన్నెలద్దినట్లు ఉంటుంది. వార సత్వ సంపదగా బాపట్ల బావన్నారాయణస్వామి ఆలయం భాసిల్లుతోం ది. భక్తులకు కొంగుబంగారంగా జిల్లెల్లమూడి అమ్మ ఉంది. బాపట్ల పట్టణంలోని సీబీజెడ్ చర్చికి ఘన చరిత్ర ఉంది. వందల ఏళ్ల పైబడి క్రైస్తవులకు ఆరాధన స్థలంగా ఖ్యాతికెక్కింది. దక్షిణ భారతదేశంలోనే ప్రప్రథమంగా స్థాపించిన వేద పాఠశాలగా శ్రీశంకర విద్యాలయం విరాజిల్లుతోంది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తొలిగా పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రా మంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేసిన తర్వాతే నామినేషన్ వేయడం ఆనవాయితీగా వస్తోంది. చందోలు పరిధిలో ఉన్న శ్రీభగళాముఖి అమ్మవారి దేవస్థానానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివస్తుంటారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో గ్రామదేవతల పేరిట తిరునాళ్లు జరగడం ఇక్కడ ప్రత్యేకత.

తొలి వ్యవసాయ కళాశాల..

బాపట్లలో దశాబ్దాల తరబడి సేవలందిస్తున్న వ్యవసాయ కళాశాల 1945లో మొదలైంది. అప్పట్లో ఇది దక్షిణ భారతదేశంలోనే ఏర్పడిన తొలి వ్యవసాయ కళాశాల కావడం గమనార్హం. ఎంతో మంది మట్టిలో మాణిక్యాలను అందించి ప్రపంచ చిత్రపటంలో బాపట్లను నిలపడంలో ఏజీ కళాశాల తనదైన ముద్ర వేసుకుంది. బీపీటీ - 5204 సహా ఎన్నో మేలు రకాల వంగడాలను దేశానికి అందించిన ఘనత ఈ గడ్డ సొంతం. జీడిమామిడి పరిశోధన కేంద్రంతో పాటు ఉప్పునీటి పరిశోధనాకేంద్రం కూడా బాపట్లలో ఉన్నాయి. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ కూడా పేరెన్నిక గల సంస్థగా వెలుగొందుతుంది.

పెద్దల సభకు ఐదుగురు..

శాసనమండలికి బాపట్ల నుంచి ఐదుగురు ప్రాతినిధ్యం వహించారు. 1983 దశకంలో ఎమ్మెల్సీలుగా ముప్పలనేని శేషగిరిరావు, ఆచంట రంగనాయకులు ఎన్నికయ్యారు. మూడు దశబ్దాల తర్వాత అన్నం సతీష్‌ప్రభాకర్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పెద్దల సభలో అడుగుపెట్టారు. శాసన మండలి చీఫ్‌విప్‌గా ప్రస్తుతం ఉమ్మారెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇదే ప్రాంతానికి చెందిన కుంభా రవిబాబు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా గడచిన సంవత్సరం ఆగస్టులో ఎన్నికయ్యారు

- 1952 నుంచి ఇప్పటి వరకు 15 సార్లు ఎన్నికలు జరగ్గా ఏడు సార్లు కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టగా, నాలుగుసార్లు టీడీపీకి, సీపీఐ, స్వతంత్రులు ఒకసారి, చివరి రెండుసార్లు వైసీపీ విజయం సాధించాయి.
- బాపట్ల ఓటర్ల తీర్పు ప్రతిసారీ ప్రత్యేకమే. 1967నుంచి బాపట్లలో ఏ పార్టీ గెలుస్తుందో ఆ పార్టీ అధికారంలోకి వస్తుందనే సెంటిమెంట్ నడిచింది. అయితే అది 2009 వరకు మాత్రమే కొనసాగింది. 2014లో బాపట్లలో వైసీపీ అభ్యర్థి కోన రఘుపతి ఎమ్మెల్యేగా విజయం సాధించగా టీడీపీ అధికారంలోకి వచ్చింది.
- చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా అంటూ ఉర్రూతలూగించిన గేయ రచయిత వేములపల్లి శ్రీకృష్ణ 1952లో తొలిసారి సీపీఐ తరపున బాపట్ల ఓటర్లు పట్టం కట్టారు.
- 1967, 72, 78లలో హ్యాట్రిక్ విజయాన్ని కాంగ్రెస్ తరపున కోన ప్రభాకరరావు నమోదు చేశారు. ఈయన మంత్రిగా, స్పీకర్‌గా, గవర్నర్‌గా సేవలందించారు. 1983 ఎన్నికల్లో టీడీపీ తరపున సీ విజయరామరాజు విజయం సాధించి కోన ప్రభాకరరావు విజయ పరంపరకు బ్రేక్ వేశారు. 2014, 2019లో వైసీపీ తరపున ప్రభాకరరావు తనయుడు కోన రఘుపతి గెలుపొందారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా కోన రఘుపతి పనిచేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైసీపీ తరపున కోనకే అభ్యర్థిత్వం ఖరారవగా హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు.
- 2004, 2009లో కాంగ్రెస్ తరపున విజయం సాధించిన గాదె వెంకటరెడ్డి వైఎస్ రాజశేఖరరెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా సేవలందించారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సాయంత్రం) 6.25(శుక్రవారం)
సహెరీ (ఉదయం) 4.48 (శనివారం)


వేములపల్లి శ్రీకృష్ణ | ఎం. వెంకటరాజు | కొమ్మినేని వెంకటేశ్వరరావు | కోన ప్రభాకరరావు | సి. విజయరామరాజు | ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు


చీరాల గోవర్ధనరెడ్డి | ముప్పలనేని శేషగిరిరావు | మంతెన అనంతవర్మ | గాదె వెంకటరెడ్డి | కోన రఘుపతి (ప్రస్తుత ఎమ్మెల్యే, వైసీపీ తరపున బరిలో వున్న అభ్యర్థి) | వేగేశన నరేంద్ర వర్మ (టీడీపీ తరపున బరిలో ఉన్న అభ్యర్థి)

అధికారాలు.. కలేనా!

- పంచాయతీ కార్యదర్శులు సచివాలయాలకే పరిమితం
- జీవో వచ్చి నెల రోజులు దాటినా అమలులోకి రాని వైనం
- ఎన్నికల ప్రచారంలో వాడుకోవడానికేనా సాచివేత
- అస్తవ్యస్తంగా మారిన పంచాయతీల పనితీరు



గుంటూరు, మార్చి 28(ఆంధ్ర జ్యోతి): వారు పేరుకే పంచాయతీ కార్యదర్శులు.. కానీ వారి విధుల న్నీ సచివాలయాలకే పరిమితం. ఓ వైపు వందల సంఖ్యలో పం చాయతీలు ఖాళీగా వున్నా.. మరోవైపు అంతకు మించిన సంఖ్యలో పంచాయతీ కార్యదర్శులు కళ్లెదుటే వున్నా వారికి అధికారాలు మాత్రం దక్కలేదు. కార్యదర్శులు లేక పంచాయ తీల పనితీరు పూర్తిగా దెబ్బతింటున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదు. కార్యదర్శులకు అధికారాలు ఇస్తామని 2022లోనే ప్రభుత్వం జీవో నెం. 149 విడుదల చేసిన ప్రభుత్వం జీవోను బుట్టదాఖలు చేసింది. తాజాగా ఎన్నికల హడావుడి నేపథ్యంలో ఫిబ్రవరి 15న మరోమారు జీవో ఎంఎస్. నెం.11 పేరుతో మరో జీవో విడుదల చేసింది. ఈసారి కూడా అది అమలుకు నోచుకోలేదు. దీంతో పంచాయతీ వ్యవస్థ ఎప్పుడు గాడిన పడుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి ఏర్పడింది.

నెలరోజుల క్రితమే జీవో..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో 1230 గ్రామ సచివాలయాలు వున్నాయి. వాటిలో దాదాపు 700 మందికి పైగా గ్రేడ్ 1,2,3,4 పంచాయతీ కార్యదర్శులు వున్నారు. 2020లో సచివాలయ పరీక్షల ద్వారా మరో 568 మందిని రాష్ట్ర ప్రభుత్వం రిక్రూట్ చేసుకుంది. మొత్తంగా జిల్లావ్యాప్తంగా 1268 మందికి పైగా పంచాయతీ కార్యదర్శులున్నా గ్రామ పంచాయతీల పాలన మాత్రం గ్రేడ్ 1, 2, 3, 4 కార్యదర్శులు 700 మంది ఆధ్వర్యంలోనే సాగుతోంది. మిగిలిన పంచాయతీల్లో మాత్రం ఇన్‌చార్జి కార్యదర్శులదే అధికారం. సచివాలయ పరీక్షల ద్వారా నియమితులైన 568 మంది వున్నా ప్రభుత్వం వారికి పంచాయతీల విధులు కేటాయించలేదు. వారిని సచివాలయాలకే పరిమితం చేసి వారిని తమ ఇష్టారాజ్యంగా వాడుకుంది. అయినా ఫలితం మాత్రం దక్కలేదు.

ఒక పంచాయతీ.. ఒక కార్యదర్శి మాటేంటి?

జిల్లాలో వున్న 700 గ్రేడ్- 1,2,3,4 కార్యదర్శులకే పంచాయతీల బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం అందుకోసం రెండు, మూడు పంచాయతీలను కలిపి క్లస్టర్లుగా రూపొందించింది. దానికి సీనియర్ పంచాయతీ కార్యదర్శులనే ఇన్‌చార్జిగా నియమించింది. దాదాపు ఐదేళ్ల క్రితం గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల నియామకం జరిగినా వారికి పంచాయతీలు కేటాయించలేదు. 'ఒక పంచాయతీ- ఒక కార్యదర్శి' అన్న నియమానికి మోక్షం మాత్రం దక్కలేదు. తాజాగా విడుదల చేసిన జీవోఎంఎస్ నెం. 11 ప్రకారం గ్రామ జనాభా 500 దాటిన ప్రతి పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శిని నియమించాలని, దాని కోసం అదనంగా మరికొన్ని గ్రామ పంచాయతీలకు డీడీవో కోడ్‌ను కొత్తగా రూపొందించాల్సి వుంది. అప్పుడు మాత్రమే పంచాయతీల పాలన గాడిన పడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీల సంఖ్యతో సమానంగా కార్యదర్శులు వున్నా అది ఆచరణకు నోచుకోలేదు. ఉద్యోగుల ఆందోళన చేసినప్పుడల్లా తూతూ మంత్రపు చర్యలు తీసుకోవడమే తప్ప ఫలితం లేదు. 'ఒక పంచాయతీ ఒక కార్యదర్శి' దస్త్రాలపై కిందటేడాది సెప్టెంబరులోనే ముఖ్యమంత్రి సంతకం చేసినప్పటికీ ఈరోజు వరకూ అది ఆచరణకు నోచుకోలేదు. జీవోనే పెద్ద బూటకమని అర్థమై వారు ఆందోళన చేపట్టారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో వారిని ప్రసన్నం చేసుకోవడానికి ప్రభుత్వం సరిగ్గా ఎన్నికలకు నెలరోజుల ముందు జీవో జారీ చేసింది. కానీ ఆచరణకు మాత్రం నోచుకోలేదు.

అంబటి రాయుడు తండ్రికి సత్కారం



క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు తండ్రి సాంబశివరావును సత్కరిస్తున్న నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్, మార్చి28: క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు తండ్రి సాంబశివరావును గురువారం మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సత్కరించారు. మండలంలోని వెల్లలూరు గ్రామంలో భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో గురువారం వీరిరువురు కలుసుకున్నారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ అంబటి సాంబశివరావు ఇరువురు ఒకరినొకరు సత్కరించుకొని యోగక్షేమాలను విచారించారు. కార్యక్రమంలో అంబటి సీతారామారావు, అంబటి శ్రీను, చౌడ వసంత్, అంబటి శ్రీనివాసరావు, గనిపిశెట్టి రామకృష్ణ, ఢిల్లీ బాబు, బుచ్చిబాబు,శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



పట్టుబడిన షేక్ ఖాజా, తప్పించుకు పోయిన వ్యక్తి, స్వాధీనం చేసుకున్న దొంగనోట్లు

మద్యం షాపులో నకిలీ నోట్ల కలకలం

● ఆరా తీయాల్సిందిపోయి నిందితుడికి అనుకూలంగా పోలీసులు

యడ్లపాడు, మార్చి 28: మండల కేంద్రమైన యడ్లపాడులో నకిలీ నోట్లు కలకలం రేపింది. ప్రభుత్వ మద్యం షాపులోనే నకిలీ నోట్లను పట్టుకోవడం విశేషం. మండలంలోని కారుచోల గ్రామానికి చెందిన ఓ వైసీపీ నాయకునికి స్వయానా సోదరుడైన షేక్ ఖాజా బుధవారం రాత్రి రూ.500 నకిలీ నోటు ఇచ్చి యడ్లపాడులోని వైన్ షాపులో మద్యం కొనుగోలు చేశాడు. కాగా గురువారం నగదును బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెళ్ళిన వైన్ షాపు సిబ్బందికి బ్యాంకు సిబ్బంది ఒక నోటు నకిలీ నోటు అని చెప్పడంతో అవాక్కయ్యారు. గురువారం కూడా షేక్ ఖాజా మరో వ్యక్తితో కలసి నకిలీ నోట్లు తీసుకుని మద్యం కొనుగోలుకు వైన్ షాపుకు వచ్చాడు. ఈ క్రమంలో వైన్ షాపు సిబ్బంది ఖాజాను పట్టుకుని అతని వద్ద నుంచి ఏడు రూ.500 నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నోట్లపై ఒకే సీరియల్ నంబర్లు ముద్రించి ఉండడం విశేషం. స్వాధీనం చేసుకున్న నోట్లతోపాటు ఖాజాను వైన్‌షాపు సిబ్బంది పోలీసులకు అప్పగించారు. అంతేగాకుండా అతనితోపాటు మరో గుర్తు తెలియని వ్యక్తి కూడా వచ్చాడని, ఖాజాను నిర్బంధించడంతో అతను అక్కడి నుంచి తప్పించుకు పోయినట్లుగా వైన్ షాపు సిబ్బంది చెబుతున్నారు.

కాగా.. మద్యం షాపు సిబ్బంది దొంగ నోట్లు చలామణి చేస్తూ దొరికిన వ్యక్తిని పట్టుకుని అప్పగించినా పోలీసులు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నకిలీ నోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి, దీని వెనుక ఎవరైనా ఉన్నారా అన్న విషయాన్ని విచారించాల్సిన పోలీసులు నిందితునికి అనుకూలంగా అతనికి వైన్‌షాపు వద్ద దొరికినట్లుగా చెబుతున్నారు. పైగా దొరికింది ఏడు నోట్లు కాగా నాలుగు నోట్లే అని తగ్గించి చెప్పడం మరింత అనుమానాలకు దారి తీస్తోంది.

జగనే పేదల పక్షపాతి కాదు.. కక్షపాతి



మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన నాదెండ్ల మనోహర్

● పేదలు... పెత్తందార్లని చెప్పి నట్టేట ముంచాడు
● ఉత్తుత్తి కార్పొరేషన్లతో ఖాళీ కుర్చీలిచ్చి బీసీలకు అన్యాయం
● టిడ్కో ఇళ్లన్నీ పాడుపెట్టి పేదలకు నీడలేకుండా చేశాడు

తెనాలి, మార్చి 28, (ఆంధ్రజ్యోతి): జగన్‌మోహనరెడ్డీ నువ్వసలు మనిషివేనా! నీకు మళ్లీ ఓటు అడిగే హక్కుందా? పేదలు... పెత్తందార్లంటావ్... పేదల పక్షపాతినంటావ్! నువ్వు పేదలపాలిట నరరూప భూతానివి. పక్షపాతి కాదు... కక్షపాతివి. రూ.కోట్ల విలువైన టిడ్కో ఇళ్లను ఏ కారణంతో పాడుపెట్టావ్? పేదలకు ఎందుకివ్వలేదు? వారిని అప్పులపాలు చేయటానికా? నీ కాలనీల పేరుతో భూదాహం తీర్చుకోటానికా? ఓపక్క గుక్కెడు నీరులేక జనం గొంతెండుతుంటే, రాష్ట్రాన్ని కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్‌తో నింపేసిన ఘనుడివి నువ్వు... నిన్ను ఈసారి జనం జైలుకు పంపటానికే నిశ్చయించుకున్నారని, నీకు బైబై చెప్పేరోజు దగ్గరలోనే ఉందని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌లు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం తెనాలిలో ఇరువురు నాయకులు అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత తెనాలి టీబీ రోడ్డులో టీడీపీ పార్టీ కార్యాలయాన్ని ఇరువురూ ప్రారంభించారు. తర్వాత పాడుబెట్టిన టిడ్కో ఇళ్లను పరిశీలించారు. తర్వాత బీసీలు, తెనాలి ఫుడ్ అండ్ హోటల్ యజమానుల సంఘాలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల విలేకరుల సమావేశాల్లో మాట్లాడారు. ఎంతో ముందు చూపుతో చంద్రబాబు తీసుకొచ్చిన పట్టిసీమను పక్కనపెట్టి, కృష్ణా డెల్టాలో నీటికి కటకటలాడేలా చేశారని చంద్రశేఖర్ విమర్శించారు. కనీసం తాగటానికి గుక్కెడు నీరు దొరకని పరిస్థితి రాష్ట్రంలో ఉంటే, కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్‌ను మాత్రం ఏరులుగా పారిస్తున్నారని మండిపడ్డారు. తన కూటమిలోని జగన్‌బాబా అరడజను దొంగలకు దోచిపెట్టేందుకు కల్తీ మద్యాన్ని దింపేసి, గంజాయితో యువకుల జీవితాలను చిత్తుచేసి, అవి చాలవన్నట్టు ఏకంగా డ్రగ్స్ మహమ్మారిని రాష్ట్రానికి అలవాటుచేసిన ఘన చరిత్ర జగన్‌కే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయి సామర్థ్యం ఉన్న కాంట్రాక్టర్‌లతో అత్యున్నత ప్రమాణాలతో చంద్రబాబు టిడ్కో ఇళ్లు నిర్మిస్తే, వాటిని పేదలకు ఇవ్వలేదన్నారు. 300 గజాల టిడ్కో ఇంటికి ఒక్క రూపాయికూడా తీసుకోకుండా చంద్రబాబు టిడ్కో ఇళ్లు నిర్మించి ఇస్తే, మీరు ఒక్క మంచం కూడా పట్టని 100 గజాల ఇంటికి రూ. 50వేల వరకు వసూలు చేశారని, అంత డబ్బు కట్టినా పేదలకు నేటికీ గూడు సమకూరలేదన్నారు. జగనన్న కాలనీల పేరుతో భూముల కొనుగోళ్లలో రూ.వందల కోట్లు వైసీపీ నేతలు దోచేస్తే, రోడ్లు, విద్యుత్తు సదుపాయాల పేరుతో అధిక రేట్లకు పరికరాలు కొనుగోలుచేసి రూ. వేల కోట్లు దోచుకున్నారని అన్నారు. ఈసారి జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేసి జగన్‌బాబా దొంగలను ఓడించి మీరు గెలవాలని కోరారు.

అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి మనోహర్ మాట్లాడుతూ జనం ఇబ్బందుల్లో ఉంటే, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే జగన్ ఒక్క రూపాయయినా తన కంపెనీల నుంచి కానీ, తాను సంపాదించిన డబ్బు నుంచి కానీ పేదలకు పంచాడా? అని ప్రశ్నించారు. ఎవరైన కష్టపడి సంపాదిస్తే వారికి డబ్బు విలువ తెలుస్తుందని, దోచుకున్న వారికి డబ్బుపైనే ప్రేమ ఉంటుంది కానీ, జనంపై ఉండదనేది ఇప్పటికైనా గుర్తించాలన్నారు. ఈ ఐదేళ్లలో తెనాలిలోనే కాకుండా రాష్ట్రం మొత్తంలో వ్యాపారులు, వర్తకులు ఎన్నో రకాలుగా అధికార పార్టీ దౌర్జన్యానికి బలయ్యారని, ఆస్థులు కబ్జాలకు, దోపిడీకి గురయ్యారని, ఇకపై అటువంటి పరిస్థితి ఉండదని మనోహర్ మాటిచ్చారు. మీ ఆస్తులు పదిలంగా ఉంటాయని, మీపై దాడులు జరగవని, ఒకవేళ ఎవరైన అటువంటి అక్రమాలకు పాల్పడితే తిప్పి కొడతామని స్పష్టం చేశారు. జ్యోతీరావు పూలే, అంబేద్కర్ ద్వారం పేర్లు తీసేసి వైఎస్ ద్వారాలని మార్చటం కుట్ర కోణమేనన్నారు. జగన్ పాలనలో సంక్షేమం బాగా జరిగిందనే అపోహలో కొందరు పేదలు ఉన్నారని, అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌ల నిధులు దారి మళ్లించేశారనేది గుర్తించాలన్నారు. ఆయన నొక్కిన బటన్‌లు కనిపిస్తున్నాయేకానీ, జనం ఖాతాల్లో డబ్బు మాత్రం కనిపించటంలేదని, ఇదేం మాయో అర్థం కావటంలేదన్నారు. సంక్షేమ పథకాలకు మేము వ్యతిరేకమని తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని, జనసేన, టీడీపీ కలసి విడుదల చేసిన సూపర్ 6ను చూస్తే సంక్షేమానికి మేము ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నామో అర్థమవుతుందన్నారు. రేపటి ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసం మీరంతా ముందుకు రావాలని మనోహర్ కోరారు.



మాట్లాడుతున్న బాపట్ల ఎంపీ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్, పక్కన అనగాని సత్యప్రసాద్

రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది జగనే

● బాపట్ల ఎంపీ అభ్యర్థి టి.కృష్ణ ప్రసాద్

రేపల్లె, మార్చి 28: ఐదేళ్ళ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం చీకటి అంధకారంలో నెట్టివేయబడిందని బాపట్లపార్లమెంటరీ టీడీపీ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలె టీడీపీ ప్రభుత్వం దళితులకు 27 పథకాలు అమలుచేసి వారికి అండగా నిలిచిందన్నారు. అనంతరం సీఎం జగన్‌రెడ్డి ఆ పథకాలను రద్దు చేశాడని అన్నారు. దళితులపై వివక్ష చూపుతూ వారిపై దాడులు చేయిస్తూ కపటప్రేమ నాటకాన్ని జగన్మోహన్‌రెడ్డి ఆడుతున్నారన్నారు. రాష్ట్రంలో యువత ఉద్యోగ అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోతున్నారని, అయినా ప్రభుత్వానికి సిగ్గుకూడా లేదన్నారు. ఐదేళ్ళలో ప్రజల ఆదాయం పెరగలేదు. ఆస్తులు పెరగలేదు, కానీ జగన్‌రెడ్డి ఆదాయం మాత్రం విపరీతంగా పెరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేదల నడ్డి విరిచారన్నారు. మద్యాన్ని నిషేదిస్తామనిచెప్పి ఓట్లు వేయించుకుని రూ.60 బాటిల్‌ను రూ.250లకు అమ్ముకుంటూ కోట్లాది రూపాయలు ధనాన్ని తాడేపల్లి ఖజానాను నింపుకుంటున్నారన్నారు. రక్తం పంచుకున్న పుట్టిన చెల్లి పుట్టుకను ప్రశ్నించారంటే తల్లిని అవమానించినట్లు కాదా మహిళా వ్యక్తిత్వాన్ని కించపరిచే ఇలాంటి దుర్మార్గున్ని ఏం చెయ్యాలో ప్రజలు ఆలోచించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు వచ్చిన నిధులన్ని పక్కదారి పట్టించి వారిని అన్యాయం చేసిన ఘనత జగన్‌దేనన్నారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఐదేళ్ళ జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రాన్ని 30సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందన్నారు. మొన్నటి వరకు పరదాలు కట్టుకుని తిరిగే పరదాల వీరుడు జగన్‌రెడ్డి ఇప్పుడు రోడ్డెక్కుతూ ప్రజలను మరోసారి మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేసేందుకు మీముందుకు వస్తున్నాడని అన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, వైవీఎస్ ప్రసాద్, లుక్కా గుడారంకయ్య, కొలసాని రాము, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైళ్ల సర్వీసులు పొడిగింపు

గుంటూరు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం గుంటూరు మీదగా రాకపోకలు సాగిస్తున్న ప్రత్యేక రైళ్ల సర్వీసులను జూన్ నెలాఖరు వరకు పొడిగించినట్లు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు. 08585 విశాఖపట్టణం - కర్నూలు టౌన్(ప్రతీ మంగళవారం) రైలుని ఏప్రిల్ 2 నుంచి జూన్ 25వ తేదీ వరకు, నెంబరు. 08586 కర్నూలుటౌన్ -విశాఖపట్టణం(ప్రతీ బుధవారం) రైలుని ఏప్రిల్ 3 నుంచి జూన్ 26 వరకు, నెంబరు. 08579 విశాఖపట్టణం - సికింద్రాబాద్ (ప్రతీ బుధవారం) రైలుని ఏప్రిల్ 3నుంచి జూన్ 26వ తేదీ వరకు, నెంబరు. 08580 సికింద్రాబాద్ - విశాఖపట్టణం(ప్రతీ గురువారం) రైలుని ఏప్రిల్ 4 నుంచి జూన్ 27వ తేదీ వరకు పొడిగించినట్లు డీఆర్ఎం తెలిపారు.

రూ.19.05 లక్షలు సీజ్

అమృతలూరు / కొల్లిపర, మార్చి 28: ఇద్దరి వ్యక్తులు తరలిస్తున్న నగదు రూ.19.05 లక్షలను సీజ్ చేశారు. అమృతలూరు మండలంలోని పెదపూడి వంతెన వద్ద బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ నగదు పట్టుబడింది. తెనాలి నుంచి బాపట్ల వైపుకు ఏలాంటి పత్రాలు లేకుండా తెస్తున్న ఇద్దరి వ్యక్తుల వద్ద నుంచి ఈ నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంను అధికారులు ఆర్‌వో వసంతరాయుడు దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయన ఈ నగదును సీజ్ చేయమన్నట్లు సమాచారం.

గురువారం తెల్లవారు జామున కొల్లిపర మండల పరిధిలోని దావులూరు అడ్డరోడ్డు వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో తూములూరు గ్రామానికి చెందిన రావులశెట్టి శ్రీనివాసరావు వద్ద రూ. 1 లక్షా 9 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ స్వాధీనం చేసుకున్న నగదును పోలీసుస్టేషన్ అప్పగించినట్లు తెలియజేశారు.

9.5 లక్షల నగదు పట్టివేత

● కారులో తరలిస్తుండగా స్వాధీనం

మేడికొండూరు మార్చి 28: మేడికొండూరు పోలీసు స్టేషన్ పరిధిలోని కొర్రపాడు శివారున ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద కారులో తరలిస్తున్న 9 లక్షల 50 వేల రూపాయల నగదును గురువారం పోలీసులు పట్టివేశారు. సీఐ దార్ల జయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..

సత్తెనపల్లికి చెందిన గంగూరి రామచంద్రరావు తన క్రెటా కారులో నగదును తరలిస్తుండగా ఎస్ఐ వాసు వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో 9లక్షల 50 వేల రూపాయల నగదు కారులో దొరికింది. దీని గురించి ప్రశ్నించగా నగదుకు సంబందించి సరైన రశీదులు లేకపోవడంతో పాటు ఎన్నికల నియమావళిలో భాగంగా 50 వేలకు మించి నగదు తరలించకూడదన్న నిబంధన మేరకు ఈనగదును సీజ్ చేసినట్టు సీఐ జయకుమార్ వివరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00

కోడ్ ఉన్నా బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

● ఎన్నికల సమయంలో వైసీపీ నాయకుల నిర్వాకం
● టీడీపీ నాయకుల అభ్యంతరాలు
● ఎన్నికల అధికారులకు ఫిర్యాదు



పనులను అడ్డుకున్న పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వీఆర్‌వో రమాదేవి

నూజెండ్ల, మార్చి28: ఎన్నికల సమయంలో కాంట్రాక్టర్ ప్రతినిధులు వైసీపీ నాయకులతో కలసి గుండ్లకమ్మ నది పై పాతనాగిరెడ్డి పల్లె సమీపంలో బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించేందుకు కొబ్బరికాయలు కొట్టడం వివాదంగా మారింది. గతంలో అందుగుల కొత్తపాలెం నుంచి వయా నాగిరెడ్డిపల్లి, లింగముక్కపల్లి నుంచి చింతల చెరువుకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ నిర్మాణంలో గుండ్లకమ్మ నదిపై పాత నాగిరెడ్డిపల్లె వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయలేదు. ఈనెల 7వ తేదీన ప్రభుత్వంతో కాంట్రాక్టర్ ఒప్పందం చేసుకొని ఎన్నికల కోడ్‌కు ఒక్క రోజు ముందుగా 15వ తేదీన కాంట్రాక్టర్ రూ.16 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా ల్యాబ్ నిర్మాణ పనులు చేపట్టారు. కాగా ఎన్నికల కోడ్ వచ్చిన అనంతరం వైసీపీ నాయకులతో కలసి నిర్మాణ పనులను ప్రారంభించటం రాజకీయంగా లబ్ధి పొందేందుకే కోడ్ ఉల్లంఘిస్తున్నారని మండలంలోని టీడీపీ నాయకులు ఎన్నికల అధికారి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి వీ రామకృష్ణ, వీఆర్‌వో రమాదేవిలు పనులు చేసేందుకు వచ్చిన కాంట్రాక్టర్ ప్రతినిధులకు పనులు నిలిపివేసి పొక్లెయినర్‌ను వెనక్కి తీసుకువెళ్ళాలని సూచించటంతో నిర్మాణ పనులను ప్రారంభించ లేదు. ఈ విషయ మై ఎంపీడీవో టీ వీరభద్రాచారిని వివరణ కోరగా ఎన్నికల కోడ్ రాక ముందు నిర్మాణంలో ఉన్నటువంటి పనుల వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేశామని, నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించి అమలు చేయనున్నామని తెలిపారు.

వైసీపీ ఆత్మీయ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్



వేల్పూరులో అనిల్‌కుమార్‌యాదవ్‌తో కరచాలనం చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్

శావల్యాపురం, మార్చి 28: ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ప్రభుత్వ ఉద్యోగులెవ్వరూ రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొందరు ప్రభుత్వ ఉద్యోగులు అవేమీ తమకు పట్టవన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో తరచూ పాల్గొంటూ నాయకుల వద్ద వారి స్వామి భక్తిని చాటుకొంటున్నారు. ఈనెల 27వతేదీన మండలంలోని వేల్పూరు గ్రామంలో ఉన్న బొల్లా హనుమయ్య, మాణిక్యమ్మల కళ్యాణ వేదికలో వైసీపీ కార్యకర్తలతో అనిల్ కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో చిన్నకంచెర్ల గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ముండ్రు ప్రభు పాల్గొని ఎంపీ అనిల్‌కుమార్‌తో పరిచయం చేసుకొంటూ కరచాలనం చేస్తున్నట్లుగా ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై ఎంపీడీవో కొర్రపాటి కవితాచౌదరిని వివరణ కోరగా విషయం తమ దృష్టికి రాగానే ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభుకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, డ్వామా పీడీ జోసప్‌కుమార్‌కు జరిగిన విషయాన్ని తెలియజేశామన్నారు. డ్వామా పీడీ ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్‌పై తదుపరి చర్యలు తీసుకొంటామన్నారు.

అసలే ఎండ.. ఆపై ఉక్కపోత

● అనధికారంగా తరగతులు.. ఉక్కిరిబిక్కిరైన విద్యార్థులు

రెంటచింతల, మార్చి 28: అత్యధిక ఉష్ణోగ్రతకు పేరుగాంచిన రెంటచింతలలో విద్యార్థులు పది రోజులపాటు ఇక్కట్లు పడ్డారు. అసలే ఎండ, ఆపై తీవ్ర ఉక్కపోతతో విద్యార్థులు ఈ పరీక్షలు ఎప్పుడు ముగుస్తాయా అని ఎదురుచూశారు.. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రమైన రెంటచింతలలో నాలుగు కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు జరిగాయి. ఇందులో రెండు ఎయిడెడ్ కాగా మిగిలిన రెండు ప్రైవేటు పాఠశాలలు. ఈ పాఠశాలల్లో ఉదయం 9 నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు ముగిసిన అనంతరం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా మిగిలిన తరగతుల విద్యార్థులకు కొన్ని పాఠశాలలు మధ్యాహ్నం నుంచి ఒంటి పూట బడులు నడిపాయి. ఎండ తీవ్రతకు పది రోజులపాటు కింది స్థాయి తరగతి విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. దూరాభారం నుంచి వచ్చే విద్యార్థులు ఎండ వేడిమికి తట్టుకోలేక అవస్థలు పడ్డారు. ఈ క్రమంలో గురువారం ఎంఈవో - 2 శివనాగేశ్వరరావు పరీక్షలు జరిగిన కేంద్రాలను పరిశీలించారు. శనివారం ఉదయం నుంచి ఒంటిపూట బడులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.



వెంకటపాలెంలో నిరసనలు వ్యక్తం చేస్తున్న మహిళలు, రైతులు

అడ్డగోలు పాలనకు చరమ గీతమే

● 1563 రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్లూరు, మార్చి 28: అడ్డగోలు వైసీపీ పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని 33 వేల ఎకరాల భూములు రాజధాని అమరావతి కోసం త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఉద్యమం గురువారం నాటికి 1563 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు రాజధానులంటూ ప్రాంతాల మధ్య విద్వేషాలకు సీఎం జగన్‌రెడ్డి ఆజ్యం పోయాలని చూశాడన్నారు. మూడు ముక్కలాటతో రాష్ట్ర సర్వనాశనమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

1,12,869 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 1,03,020 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,12,869 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 73,721 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9000	20000
నెంబరు. 5	9200	15000
273	9000	13000
341	9200	19500
4884	9200	17500
సూపర్ 10	11500	13000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	21000
బ్యాడిగి	9000	20000
దేవనూరు డీలక్స్	9000	20000
తెల్లకాయలు	5000	11000



పూజారి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న దండమూడి విజయ్

మానవత్వాన్ని చాటిన 'స్నేహ హస్తాలు'

● పూజారి గుండె శస్త్రచికిత్సకు రూ.9 లక్షల ఆర్థికసాయం

గుంటూరు(విద్య),మార్చి28: స్నేహహస్తాలు ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మిత్రులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన పేద పూజారి పొన్నూరు శ్రీనివాసరావు గుండె ఆపరేషన్ ఖర్చులకు అదే గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రులు గడ్డిపాటి షర్మిల స్పందించి స్నేహహస్తాలు ఫౌండేషన్ సభ్యులు, తన తోటి స్నేహితుల సహకారంతో రూ.9 లక్షల ఆర్థిక సహాయం అందించారు. ట్రస్టీ దండమూడి విజయ్ చేతుల మీదుగా పూజారి సతీమణి సౌజన్య, కుటుంబసభ్యులకు గురువారం అరండల్ పేట బంధువుల ఇంటిలో అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టీ దండమూడి విజయ్, మేనేజింగ్ ట్రస్టీ ఎంవీ.రావు, కార్యదర్శి ఏ బాల మురళీకృష్ణ, కోఆర్డినేటర్ టీ కరిముల్లా, ఎం.రాధికారాణి, జీపీ హరి, కౌశిక, ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



ఆటో రిక్షా కార్మికులతో మొహమ్మద్ నసీర్

ఆటో రిక్షా కాలనీ వర్కర్లకు అండగా ఉంటా

● తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్

గుంటూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఆటో రిక్షా కాలనీ వర్కర్లకు అన్నివిధాలా అండగా ఉంటానని గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహ మ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ రెడ్లబజార్‌లోని ఆటో రిక్షా కాలనీలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలోని ఆటో యజమానులు, వర్కర్లను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేతి వృత్తుల వారికి అండగా ఉంటామని, వారి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని, ప్రభుత్వం తరపున అందవలసిన సహాయాలను, సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తామని నసీర్ చెప్పారు. టీడీపీ నాయకులు రబ్బానీ, నాగిరెడ్డి, అన్వర్, భాస్కర్, మాల్యాద్రి, సలీమ్, హలీమ్, శ్రీను నాయక్, అతుల్లా పాల్గొన్నారు.

అరాచక పాలనని తరిమేందుకు ప్రజలు సిద్ధం

జగన్‌రెడ్డి అరాచక పాలనను తరిమేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ గుంటూరు తూర్పు అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. నగరంలోని 3వ డివిజన్ బాలాజీనగర్, లక్ష్మీనగర్‌లలో ఇంటింటికి తిరిగి ఆయన గురువారం ఎన్నికల ప్రచారం కొనసాగించారు. నసీర్ మాట్లాడుతూ మోసపూరిత మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి చేసిన మోసాన్ని ప్రజలందరూ గ్రహించారని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఈ ప్రభుత్వంలో ఎదుర్కొన్న సమస్యలను తెలియజేస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బట్టా రాజా, అల్లం బాజీ, కరేటి తిరుమల రాజు, శ్రీను నాయక్, చీమట ప్రభాకర్, కాయల సాంబశివరావు, కొలగాని సుబ్బారావు, కొండలు పాల్గొన్నారు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు సిటీ, మార్చి 28: జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేసవి దృష్ట్యా జూన్ నెలాఖరు వరకూ తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తాగునీటి సరఫరాపై ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్, ఇంజనీరింగ్, పంచాయితీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నీటి ఎద్దడి గల గ్రామాలకు ట్యాంకర్లు ద్వారా ప్రతి రోజు మంచినీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ కుడి కెనాల్ ద్వారా తాగునీటి చెరువులకు ఏప్రిల్ 8వ తేదీన నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున కెనాల్ చివర ఉన్న గ్రామాల చెరువులు పూర్తిస్థాయిలో నింపుకునేలా ఇరిగేషన్, ఎన్ఎస్ కెనాల్, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఎస్ఈ శ్రీనివాస్, భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరక్టర్ వందనం, సీపీడీసీఎల్ ఎస్ఈ మురళీకృష్ణ యాదవ్, నగరపాలక సంస్థ ఎస్ఈ శ్యాంసుందర్, తెనాలి మున్సిపల్ కమిషనర్ శేషన్న, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, సీపీఓ శేషశ్రీ, డీపీఓ శ్రీదేవి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ మోహనరావు, నాగర్జున సాగర్ కెనాల్ ఈఈ మురళీధర్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చులను నిశితంగా గమనిస్తుండాలి

గుంటూరు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయపార్టీలు, అభ్యర్థుల ఖర్చులను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సహాయ వ్యయ పరిశీలకులు సమర్థంగా పనిచేస్తూ సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ఆయన ఎన్నికల వ్యయంపై పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు నియమించిన సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీం అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సహాయ వ్యయ పరిశీలకులు ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీడియో సర్వేలెన్స్ తదితర టీంలను సమన్వయం చేసుకుంటూ రాజకీయపార్టీలు, అభ్యర్థుల ప్రచార ఖర్చులను నమోదు చేయాలన్నారు.

కాగా గురువారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఫిర్యాదుల పరిష్కార కమిటీ (సీజర్స్) సమావేశం కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తనిఖీలలో సీజ్ చేసిన వస్తువులకు సంబంధించిన ఫిర్యాదులను కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ అధికారి శివరామకృష్ణ, జిల్లా ఖజానాశాఖ డిప్యూటీ డైరక్టర్ రాజగోపాల్, గ్రీవెన్స్ రీడ్రసెల్ కమిటీ కన్వీనర్ హరిహరనాథ్, ఐటీ నోడల్ అధికారి రఘు, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీం అధికారులుకమిటీ కన్వీనర్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సభ్యులు ఎక్స్పెండీచర్ కమిటీ నోడల్ అధికారి శివరామకృష్ణ, జిల్లా ఖజనా శాఖ డిప్యూటీ డైరక్టర్ రాజగోపాల్, ఐటీ టీం నోడల్ అధికారి రఘు పాల్గొన్నారు.

గ్రూపులో ప్రతి పోస్ట్‌కి అడ్మిన్‌దే బాధ్యత : ఎస్పీ

గుంటూరు, మార్చి 28 : సోషల్ మీడియాలో ఎన్నికల వేళ చేసే ప్రతి పోస్ట్‌కి అడ్మిన్‌దే బాధ్యత అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. సోషల్ మీడియా వేదికగా గురువారం ఓ పోస్ట్ షేర్ చేశారు. వివాదాస్పద పోస్టులు, కామెంట్లను ఎప్పటికప్పుడు డిలీట్ చేయాలన్నారు. వివాదాస్పద పోస్టులు పెట్టే సభ్యులను గ్రూప్ నుంచి తొలగించాలని, అలాంటి పోస్టుల వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

వైసీపీ పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధం

● పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి

గుంటూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ప్రజలు స్వస్తిపలికేందుకు సిద్ధమయ్యారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా మాధవి చెప్పారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో యువత గంజాయి మత్తులో ఊగుతూ వారి భవిష్యత్ సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి పాలనలో ఏపీ ప్రజలు చాలా కష్టాలు పడ్డారని, వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఏడుసార్లు కరెంట్ చార్జీలు పెంచారన్నారు. ప్రజలపై భారాలు తగ్గాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాబు హామీ ఇచ్చినట్లుగా ఉద్యోగ భృతి కల్పిస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంటూరు నగరంలో కనీస వసతులు కల్పించలేకపోయారన్నారు. రోడ్లు, డ్రైనేజీలు కూడా సక్రమంగా లేవని, మంచినీరు కూడా కరువేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రావిపాటి సాయికృష్ణ పాల్గొన్నారు.

జగన్ పాలనలో పనులు లేక పేదల అగచాట్లు : మాధవి

జగన్ ప్రభుత్వంలో పనులు లేక, నిత్యావసర ధరల పెరిగిపోయి పేద, మధ్య తరగతి ప్రజానీకం బతకటమే కష్టంగా మారిందని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి విమర్శించారు. గుంటూరు 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డు పీర్ల చావిడి సెంటర్ వద్ద నుంచి గురువారం ఆమె ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గల్లా మాధవితోపాటు ప్రచారంలో పాల్గొన్నారు. చిరువ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గల్లా మాధవి మాట్లాడుతూ మహిళలకు ఈ ప్రభుత్వంలో రక్షణ కరువైందని ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే గుంటూరు నగర రూపురేఖలు మారిపోయేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎస్కే నాగూర్ వలి, చింతకాయల రామారావు, జనసేన షరీఫుద్దిన్, రామిశెట్టి శ్రీనివాస్, ఎస్కే



గల్లా మాధవికి హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

మహమ్మద్ గౌస్, రాష్ట్ర కార్యదర్శులు సుఖవాసి శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు, తెలుగు యువత రావిపాటి సాయి, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరావు, దాసరి జ్యోతి, షేక్ అబ్దుల్ కరీం, ఎస్కే ఆదాం, చింతకాయల వెంకట సాయి, అబ్దుల్ జిలాని, నైజాం బాబు పాల్గొన్నారు. బీసీ రాష్ట్ర నాయకులు ఉప్పుటూరి పేరయ్య, అడకా శ్రీనివాసరావు, అన్ని పార్టీల డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే బీసీల అభ్యున్నతి

కూటమి ప్రభుత్వంతోనే బీసీల అభ్యున్నతి సాధ్యం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. గుంటూరు పశ్చిమ కార్యాలయంలో గురువారం బీసీల ఆత్మీయ సమ్మేళనానికి పలువురు బీసీ నాయకులు హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో బీసీల ఆత్మగౌరవం కాపాడుకునే దిశగా మాధవిని గెలిపించుకుంటామని బీసీ ప్రతినిధులు స్పష్టం చేశారు. బీసీల గళం చట్ట సభల్లో వినిపించేందుకు గల్లా మాధవిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వారు తీర్మానించారు. గల్లా మాధవి మాట్లాడుతూ ఒక బీసీ మహిళగా రాజకీయాల్లోకి వచ్చిన తనను అందరూ ఆశీర్వదించాలని కోరారు. సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా టీడీపీలోని బీసీ ఎమ్మెల్యేలను వైసీపీ ఎమ్మెల్యేలు కించపరుస్తూ మాట్లాడారని ఆరోపించారు. నిమ్మల శేషయ్య మాట్లాడుతూ గల్లా మాధవిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు చంద్రగిరిబాబు, అడక శ్రీను, మల్లేశ్వరరావు, దేవళ్ల మల్లికార్జునరావు, చెంబేటి మణికుమారి, ఉప్పుటూరి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

జయలక్ష్మీ హోండా నూతన షోరూం ప్రారంభం

గుంటూరు, మార్చి 28: అమరావతి రోడ్డులో ఉన్న నగరాలులో హోండా వారి నూతన ద్విచక్రవాహన షోరూం హోండా బిగ్ వింగ్ ప్రారంభించింది. హోండా బిగ్ వింగ్ ప్రతినిధులు ఆదర్శ్, దేభర్య దత్త, ఎండీ నారయ్య, సీఈవో యుగంధర్‌లు నూతన షోరూంను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. షోరూం వర్క్‌షాప్‌ను నగర టూవీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ ప్రారంభించారు. షోరూంలో నేటి యువతకు కావాల్సిన అన్ని రకాల 300 సీసీ నుంచి 500 సీసీ వరకు మోడల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ కింద 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు నిండిన వారికి రూ.12.500 డిస్కౌంట్ ఉందన్నారు. ఈ ఆఫర్ ఈనెల 31 వరకు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నగర వాసులంతా వినియోగించుకోవాలన్నారు.



నూతన బైక్ కీస్‌ను కొనుగోలుదారులకు అందజేస్తున్న ఎండీ నారయ్య, సీఈవో యుగంధర్, బిగ్‌వింగ్ ప్రతినిధులు

ఈవీఎంల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి

● కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు(కార్పొరేషన్), మార్చి 28 : సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, అందుకు తగిన శిక్షణ అందిస్తామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు ఈవీఎంల నిర్వహణపై డెమో, ఈవీఎంల ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ కీర్తి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు, వివి ప్యాట్‌ల పని తీరుపై సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా జీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్నికల సరళిలో ఏ విధమైన చిన్న పొరపాటుకు తావివ్వడానికి వీలులేదని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శిక్షణలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, సెక్టోరల్ అధికారి శ్రీధర్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ఓటమే లక్ష్యంగా పని చేయాలి : కంభంపాటి

గుంటూరు(తూర్పు), మార్చి 28 : దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వైసీపీ ఓటమే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్రీయ మహాజన సమితి, జనం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి ఆనంద్‌బాబు పిలుపునిచ్చారు. వైసీపీని ఓడించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏసీ కళాశాల అంబేద్కర్ భవన్ ఎదుట ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దళితులకు, మైనార్టీలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఓటమికై రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 14వ తేదీ వరకు ప్రచార యాత్ర, తదుపరి చైతన్య సదస్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తెనాలి రవిబాబు, కే.కోటేశ్వరరావు, జమీలా, పి.రాంబాబు పాల్గొన్నారు.

సీతారామయ్య హైస్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సెక్రటరీ పాటిబండ్ల విష్ణువర్ధన్ తదితరులు

గుంటూరు(కార్పొరేషన్), మార్చి 28 : గత ఏడాది డిసెంబరు 5న ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ వారు వివిధ అంశాలలో నిర్వహించిన పోటీ పరీక్షలలో 45 బంగారు పతకాలను శ్రీ పాటిబండ్ల సీతారామయ్య స్కూల్(సీబీఎస్ఈ) విద్యార్థులు సాధించారని పాఠశాల సెక్రటరీ పాటిబండ్ల విష్ణువర్ధన్ గురువారం తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపల్ జంపని పద్మజ, ప్రైమరీ ప్రిన్సిపల్ కర్లపూడి పార్వతీదేవి, సీనియర్ కోఆర్డినేటర్, డి.దుర్గాశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో పట్టుబడిన నగదు

గుంటూరు, మార్చి 28: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహించిన తనిఖీల్లో నగదు పట్టుబడింది. గురువారం మధ్యాహ్నం నాజ్‌సెంటర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్‌తో కొత్తపేట పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా పెదకాకాని మండలం వెంకటకృష్ణాపురం గ్రామానికి చెందిన అమ్మిశెట్టి మల్లికార్జునరావు వాహనం నుంచి రూ.2,66,880 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రైల్‌పేట నివాసి తాతా ఉదయ్ భాస్కరరావు నుంచి రూ.62,600లను స్వాధీనం చేసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేనందున స్వాధీన పరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఓటమి భయంతోనే అవాకులు చెవాకులు : మన్నవ

గుంటూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఓటమి భయంతోనే ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి అవాకులు, చెవాకులు పేలుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ గురువారం ఒక ప్రకట నలో విమర్శించారు. చంద్రబాబు ప్రజాగళం సభకు వస్తున్న జనం స్పందన చూసి వైసీపీ నేతలు వణికిపోతున్నారన్నారు. సిద్ధం సభలకు మందు, బిర్యానీ డబ్బులిచ్చినా వైసీపీ కార్యకర్తలు కూడా రాకపోతుంటే, చంద్రబాబు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతున్నారు. ఐదేళ్లపాటు దోచిన సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్ నుంచి కంటెయినర్లలో తరలించి వైసీపీ అభ్యర్థులకు చేరవే స్తున్నారని ఆరోపించారు. సజ్జల చెబుతున్నట్లు పాంట్రీతో కూడిన కిచెన్ కంటె యినర్ అయితే అంత రహస్యంగా సీఎం క్యాంపు ఆఫీసులోకి వెళ్లాల్సిన అవస రం ఏంటని ఆయన నిలదీశారు. మెయిన్ గేట్ వద్ద ఈ కంటెయినర్‌కి సంబం ధించిన ఎలాంటి వివరాలు నమోదు చేయలేదన్నారు. సీఎం ఇంటిలోకి అన్ని నిబంధనలు అతిక్రమించి వెళ్లి వచ్చిన ఈ కంటైనర్ తనిఖీ ఎందుకు చేయలే దో చెప్పాలన్నారు. ఆర్టీసీని వాడుకుని కోట్లాది రూపాయలు అక్కడ నుంచి సు లువుగా రాష్ట్రం మొత్తం తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. తక్షణమే ఈసీ అధికారులు విజయవాడ బస్టాండ్, ఎన్టీఆర్ బ్లాక్ సీసీటీవీ ఫుటేజీ పరిశీలించి సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే సోదరుడు కోడ్ ఉల్లంఘన

● ప్రభుత్వ ఎయిడెడ్ హైస్కూల్లో విలేకరుల సమావేశం

గుంటూరు, మార్చి 28: గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ఎండీ ముస్తఫా సోదరుడు అబ్దుల్ కర్నుమా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ ప్రభుత్వ ఎయిడెడ్ హైస్కూల్లో అధికార దర్పం ప్రదర్శించటం వివాదాస్పదంగా మారింది. పొన్నూరు రోడ్డులోని అంజుమన్ ఈ ఇస్లామియాకు చెందిన ప్రభుత్వ ఎయిడెడ్ హైస్కూల్ కేర్ టేకర్‌గా ఉన్న కర్నుమా గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. హైస్కూల్లో తన అధికార దర్పాన్ని చూపిస్తూ ప్రతినిధులతో వచ్చి మరీ అంజుమన్ సంస్థను తమ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చేశామని, కావాలనే టీడీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని వివరించే ప్రయత్నం చేశారు. అధికార పార్టీ నేత కావటం, అందునా ఆయన ప్రస్తుతం అంజుమన్‌కు కేర్ టేకర్‌గా వ్యవహరిస్తుండటంతో హైస్కూల్ సిబ్బంది అడ్డుచెప్పే ప్రయత్నం చేయలేదు. కేర్ టేకర్ హోదాలో కోడ్ అమల్లో ఉండగా హైస్కూల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయటంపై అనేక విమర్శలకు తావిచ్చింది. అధికార యంత్రాంగం కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పరోపకారాన్ని పెంపొందించేది రంజాన్ : మస్తాన్‌వలి

గుంటూరు, మార్చి 28 : సమాజంలో ఒకరినొకరు సహాయ సహకారాలు అందించేలా పరోపకారాన్ని పెంపొందించేదే రంజాన్ మాసమని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. పొన్నూరు రోడ్డులోని బారా ఇమాంపంజాలోనున్న కార్యాలయంలో మస్తాన్‌వలి, ఆయన సోదరుడు ఖాసీం షరీఫ్ ఆధ్వర్యంలో పలువురు పేద ముస్లింలకు రంజాన్ తోఫాను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పరస్పరం సోదరభావం పెంపొందించేదే రంజాన్ మాసం విశిష్టత అన్నారు. అనంతరం ముస్లిం పెద్దలతో ప్రత్యేక దువా చేశారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, ముఫ్తీ జావిద్, చిన్న మస్తాన్‌వలి, గౌస్, రత్తయ్య, మౌలాలి, రామకృష్ణ తదితరులున్నారు.

30న రన్ ఫర్ జీసస్

గుంటూరు(తూర్పు), మార్చి 28 : ప్రపంచ మానవాళిలో శాంతి, సమాధానం పెంపొందించేందుకు ఈ నెల 30న గుంటూరు నగరంలో రన్ ఫర్ జీసస్‌ను నిర్వహిస్తున్నట్లు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం కోఆర్డినేటర్, సెయింట్ మాథ్యూస్ వెస్ట్ ప్యారీస్ పాస్టర్ జీ.సతీష్ తెలిపారు. స్థానిక మార్కెట్ కూడలిలో గురువారం రన్ ఫర్ జీసస్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ ఉదయం 5 గంటలకు వెస్ట్ ప్యారీస్ చర్చి వద్ద ప్రారంభమై నగరంపాలెం, కలెక్టరేట్, కంకరగుంట ఫ్లైఓవర్, ఎన్టీఆర్ స్టేడియం, లక్ష్మీపురం, లాడ్జి కూడలి వరకు సాగి నార్త్ ప్యారీస్ చర్చి వద్ద ముగుస్తుందని తెలిపారు. సమావేశంలో రన్ ఫర్ జీసస్ కమిటీ సభ్యులు కె.నిరంజన్, ఫ్లాంక్లిన్, నెల్సన్, జాన్ పాల్గొన్నారు.

అలరించిన నాటిక ప్రదర్శనలు

గుంటూరు(తూర్పు), మార్చి28: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై కళావిపంచి, ఆరాధన ఆర్ట్స్ అకాడమీ, ఎన్టీఆర్ కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేసీపీ సిమెంట్ లిమిటెడ్ ఉపాధ్యక్షులు వజ్జా మధుసూదనరావు సత్కార సభ జరిగింది. సభకు రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, డాక్టర్ రాము కందుల, డాక్టర్ శరత్‌చంద్రకుమార్, డాక్టర్ శివాజి పాటిబండ్ల, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య, వల్లూరి సంజయ్, రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, కళావిపంచి అధ్యక్షుడు బొప్పన నరసింహారావు, రంగస్థల నటులు, దర్శకులు నడింపల్లి వెంకటేశ్వరరావు, జి. మల్లికార్జునరావు తదితరులు పాల్గొని వజ్జా మధుసూధనరావును వైకె. నాగేశ్వరరావు స్మారక పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం ఆరాధన ఆర్ట్స్ అకాడమి వారిచే ఆకురాతి శిల్ప రచనకు, జీవీ మనోహర్ దర్శకత్వం వహించిన క్షేత్రం నాటిక, అమృతలహరి థియేటర్స్ వెల్ఫేర్ సొసైటీ వారిచే ఆల రచనకు, ఎల్.వి. భూషణ్ దర్శకత్వం వహించిన కౌసల్య-సుప్రజా నాటికలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సయ్యద్ జానిబాషా, డి.తిరుమలేశ్వరరావు, మధుసూదనరావు, జి.వి.జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటరెడ్డి



వెంకటరెడ్డి అనూరాధ

గుంటూరు(లీగల్), మార్చి 28: గుంటూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు గురువారం జరిగిన ఎన్నికలు కోలాహలంగా సాగాయి. 1949 మంది న్యాయవాదులకు 1605 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా కాసు వెంకట రెడ్డి (702) ఎన్నికయ్యారు. యంగలశెట్టి శివసూర్య నారాయణపై ఐదు ఓట్ల మెజారిటీతో వెంకటరెడ్డి గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా బీవీ గౌరీ శంకర్(632), ప్రధాన కార్యదర్శిగా గురజాల అనూరాధ(514), సంయుక్త కార్యదర్శిగా కట్ట నరసింహమ్(774), క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి పదవికి సయ్యద్ ఇస్మాయిల్ (700), మూడో అభ్యర్థి గండికోట శేషగిరి రావు, కోశాధికారిగా కాలే దేవదాసు(780), గ్రంథాలయ కార్యదర్శిగా పల్లే నరసింహరావు(761) విజయం సాధించారు. మూడు జూనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులకు షేక్ మస్తాన్‌వలి(577), బర్మా రాజశేఖర్ (554), తోట నాగ సాయిరాం(547) విజయం సాధించారు. లేడీ రిప్రజెంటేటివ్ పదవికి కూనిశెట్టి ప్రమీల, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులకు పసుమర్తి అంకమ్మరావు, కొమ్మినేని చంద్రశేఖర్, కొమ్మా రమేష్, ఎస్‌బీపీ ఝాన్సీ, లేడీ ఎగ్జిక్యూటివ్ పదవికి పులి ప్రత్యూషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వైసీపీకి ఓటేస్తే మిగిలేది విధ్వంసమే : డేగల ప్రభాకర్



డేగల ప్రభాకర్

గుంటూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): వైసీపీకి ఓటేస్తే మిగిలేది విధ్వంసమేన ని టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ హెచ్చరించారు. పార్టీ నగర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో జనం బాగుండాలంటే జగన్ దిగిపోవాలని తేల్చి చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని బతికించు కోవాలంటే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలన్నారు. ఒక్క చాన్సు పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశాడన్నారు. రాష్ట్రంలోని వనరులను దోపిడీ చేసి అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రజా వేదిక కూల్చివేతతో వైసీపీ విధ్వంసకర పాలన ప్రారంభమైందని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదన్నారు. సీఎం జగన్‌రెడ్డి నుంచి ఎమ్మెల్యేల వరకు ప్రజలను, ప్రతిపక్ష నేతలను హింసించడం తప్ప వేరే కార్యక్రమం లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి, మహిళలు, రైతుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన సీఎం జగన్

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న తెనాలి శ్రావణ్‌కుమార్

గుంటూరు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశాడని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన అధ్యక్షతన తాడికొండ నియోజకవర్గ ప్రజాగళం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకటోతేదీన జీతాలు కూడా ఇవ్వలేనంతగా రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశాడని విమర్శించారు. యువత భవిష్యత్తుకు కావాల్సిన నమ్మకం, భరోసాని జగన్ ఈ జన్మకు ఇవ్వలేడని అన్నారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించడానికే మూడు పార్టీలు టీడీపీ- బీజేపీ-జనసేన చేతులు కలిపాయని, ఇందులో ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు లేవని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించబోతోందని తేల్చి చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నాసిరకం మద్యం, డ్రగ్స్, గంజాయిలను నిషేధిస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతిని ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్‌శేఖర్, బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, వి.రామయ్య, మధుసూదనరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు టీడీపీ ఆవిర్భావ వేడుకలు : కంచర్ల

గుంటూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఈనెల 29న ఘనంగా నిర్వహించనున్నామని టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజమే దేవాలయం- పేదప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ పేదవాడికి కూడు, గూడు, గుడ్డ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పని చేసిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు గుంటూరు జిల్లా కార్యాలయంలో వేడుకలు జరుగుతాయని ఆయన తెలిపారు. గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, ప్రత్తిపాడు, తూర్పు, పశ్చిమ అభ్యర్థులు బూర్ల రామాంజనేయులు మొహమ్మద్ నసీర్, గల్లా మాధవి, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, నందం అబద్ధయ్య, పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

దిక్సూచి DIKSUCHI

అండర్ గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్

ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఏఐఎంఏ)- అండర్ గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(యూజీఏటీ) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీనిద్వారా పార్టిసిపేటింగ్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ, బీబీఏ, బీహెచ్ఎం, బీసీఏ, బీకాం(ఈ-కామర్స్), బీఎస్సీ(ఐటీ), బీబీఏ, బీఐటీఎం ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులైన అభ్యర్థులు/ ప్రస్తుతం పరీక్షలు రాసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. వయోపరిమితి నిబంధనలు లేవు.

యూజీఏటీ వివరాలు: దీనిని పీబీటీ(పేపర్ బేస్డ్ టెస్ట్) విధానంలో నిర్వహిస్తారు. పరీక్ష సమయం రెండు గంటలు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ నుంచి 40, న్యూమరికల్ అండ్ డేటా అనాలిసిస్ నుంచి 30, రీజనింగ్ అండ్ జనరల్ ఇంటెలిజెన్స్ నుంచి 30, జనరల్ నాలెడ్జ్ నుంచి 30 ప్రశ్నలు ఇస్తారు. బీహెచ్ఎం కోర్సుకు నిర్వహించే ఎగ్జామ్‌లో మాత్రం పైవాటితోపాటు సర్వీస్ ఆప్టిట్యూడ్ నుంచి 25, సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ నుంచి 25 ప్రశ్నలు అడుగుతారు. వీటికి అదనంగా గంట సమయం ఇస్తారు. ప్రతి ప్రశ్నకూ ఒక మార్కు ఉంటుంది. రుణాత్మక మార్కులు ఉన్నాయి.

- **ఆన్‌లైన్ దరఖాస్తు ఫీజు:** రూ.750
- **రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:** జూన్ 9న
- **యూజీఏటీ 2024 తేదీ:** జూన్ 16
- **వెబ్‌సైట్:** aima.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/vmwGcshలో చదవండి.

SCHOLARSHIP ALERT



Directorate General of Trade Remedies (DGTR) Internship Program 2024

Description: Directorate General of Trade Remedies (DGTR) Internship Program 2024 is an opportunity offered by the Ministry of Commerce and Industry, Government of India to postgraduate students/research scholars. The objective of this program is to equip interested and motivated students with the knowledge and skills necessary to understand and engage in Trade Remedies Investigations and Trade Defence Measures.
Eligibility: Open for postgraduate students/research scholars from recognised universities/institutions.
Prizes & Rewards: A certificate of completion
Last Date to Apply: Round The Year
Application mode: via email or post: to the General Administration Section of DGTR
Short Url: www.b4s.in/aj/DGCI1

The Sonny and Gita Mehta Scholarship for Writers

Description: The Sonny and Gita Mehta Scholarship for Writers 2024 is an opportunity offered by the University of East Anglia (UEA) to support aspiring writers from the Indian subcontinent, the Middle East or North Africa to enable them to undertake study in the Department of Literature, Drama and Creative Writing at UEA.
Eligibility: Open for Indian writers who are native of India and demonstrate outstanding creative writing potential.
Prizes & Rewards: A tuition fee of £28,500 and maintenance fees ***Last Date:*** 01-05-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/SOIS6

ICRO Amrit Internship Programme 2024

Description: ICRO Amrit Internship Programme 2024 is a joint initiative of the Indian Potash Limited (IPL) and the National Productivity Council (NPC) under the Ministry of Commerce and Industry, Government of India for Class 12 passed, final-year graduation students, graduates, and diploma holders.
Eligibility: Open for Indian nationals aged between 18-45 years. Applicants must be Class 12 passed, final-year graduation students, graduates, or diploma holders with a a valid Aadhaar card.
Prizes & Rewards: A monthly stipend of 6,000 and a certificate of completion
Last Date: 01-10-2024 ***Application:*** Online Only
Short Url: www.b4s.in/aj/ICRA1

buddy4study.com



బాలకృష్ణ నట విశ్వరూపాన్ని ప్రదర్శించిన చిత్రం 'లెజెండ్'. 2014 మార్చి 28న విడుదలైన ఈ చిత్రం అప్పట్లో ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసింది. పలు అవార్డులు రివార్డులు కొల్లగొట్టింది. ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నెల 30న 'లెజెండ్'ను ప్రపంచవ్యాప్తంగా రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం 'లెజెండ్ బ్లాక్‌బస్టర్ టెన్ ఇయర్స్ సెలబ్రేషన్స్'ను చిత్రబృందం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణతో పాటు దర్శకుడు బోయపాటి శ్రీను, రామ్‌ఆచంట, గోపీ ఆచంట, కథానాయిక సోనాల్ చౌహాన్, నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

మరింత ఎనర్జిటిక్‌గా ఉంటుంది



తెలుగు ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ సీక్వెల్స్‌లో 'టిల్లు స్క్వేర్' ఒకటి. ఈ చిత్రం నేడు విడుదలవుతున్న సందర్భంగా హీరో సిద్ధు జొన్నలగడ్డ మీడియాతో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

"డీజే టిల్లు విడుదల సమయంలో ప్రేక్షకుల్లో ఎలాంటి అంచనాలు లేవు. కానీ ఇప్పుడు సీక్వెల్‌పై అంచనాలు తారస్థాయిలో ఉన్నాయి. కాబట్టే కొంచెం ఒత్తిడికి లోనయ్యాం. అయితే ఆ ఒత్తిడిని జయించి బెటర్ అవుట్‌పుట్ ఇచ్చాం. ఇందులో నా పాత్ర మొదటి భాగానికి కొనసాగింపుగా ఉంటుంది. కథ కూడా కొంత కొనసాగుతుంది. కానీ మొదటి భాగంతో పోలిస్తే రెండో భాగంలో నా పాత్ర మరింత ఎనర్జిటిక్‌గా ఉంటుంది. ఎందుకంటే ఈ సారి టిల్లు మరింత పెద్ద సమస్యలో ఇరుక్కుంటాడు. చాలా షాక్‌లు, సర్‌ప్రైజ్‌లు ఉంటాయి. సినిమా అంతా నవ్వుకుంటూనే ఉంటారు. టిల్లు పాత్ర నా ఆలోచనలు, నేను చూసిన అనుభవాల నుంచి పుట్టింది. టిల్లుకి, నాకు ఒక్కటే తేడా. టిల్లు తన మనసులో ఉన్నవన్నీ బయటకు అంటాడు. నేను మనసులో అనుకుంటాను అంతే తేడా. సీక్వెల్‌లో రాధిక పాత్ర ఉంటుందో లేదో థియేటర్లో చూసి మీరే తెలుసుకోండి. ఈ సినిమాకు భీమ్స్ సంగీతం ప్రత్యేకాకర్షణ. ప్రస్తుతానికి నా ఫోకస్ అంతా 'టిల్లు స్క్వేర్' విడుదలపైనే ఉంది. పార్ట్-3 కోసం కొన్ని ఐడియాస్ ఉన్నాయి" అని చెప్పారు.

పెళ్లి కాదు నిశ్చితార్థం?



హీరో సిద్ధార్థ్, హీరోయిన్ అదితీరావ్ హైదరీ తమ పెళ్లి విషయంలో ట్విస్ట్ ఇచ్చారు. బుధవారం వనపర్తిలోని గుడిలో వీరిద్దరి పెళ్లి జరిగినట్లు వార్తలు వచ్చాయి. అయితే అక్కడ జరిగింది పెళ్లి కాదు నిశ్చితార్థం మాత్రమే అని అదితీ, సిద్ధార్థ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. తమ నిశ్చితార్థపు ఉంగరాలను చూపుతూ ఇద్దరూ కలసి దిగిన ఫొటోను వారు ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. 'ఆమె ఓకే చెప్పడంతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాం' అని సిద్ధార్థ్ చెప్పారు. అయితే 'వీరిద్దరూ చెప్పినది నిజమేనా?' అనే సందేహాన్ని నెటిజన్లు వ్యక్తం చేస్తున్నారు. దీనికో కారణం ఉంది. అదితీరావ్ నటించిన 'హీరామండి: ద డైమండ్ బజార్' వెబ్‌సిరీస్ రిలీజ్‌డేట్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అదితి తప్ప నటీనటులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యాంకర్ సచిన్ కుంబర్ మాట్లాడుతూ 'ఈ రోజు అదితీరావ్ పెళ్లి చేసుకోబోతున్నారు. అందుకే ఆమె ఈ కార్యక్రమానికి రాలేదు' అని చెప్పడం గమనార్హం. పెళ్లి విషయంలో ఈ జంట ఇంత డొంకతిరుగుడుగా వ్యవహరించడం ఎందుకో అర్థం కావడంలేదంటున్నారు నెటిజన్లు.



ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకొన్న అల్లు అర్జున్ తాజాగా మరో ఘనతను సాధించారు. దుబాయ్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆయన మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గురువారం జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో అల్లు అర్జున్ పాల్గొన్నారు. 'ఎంతో ఉద్విగ్నంగా ఉంది, ఇదొక గొప్ప గౌరవం' అని బన్నీ పేర్కొన్నారు.

21 ఏళ్ల తర్వాత మళ్లీ...



విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'ఫ్యామిలీ స్టార్' చిత్రం ట్రైలర్‌ను గురువారం ఉదయం హైదరాబాద్‌లోని శ్రీరాములు థియేటర్‌లో ప్రేక్షకుల మధ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు పరశురామ్ పెట్ల మాట్లాడుతూ 'ఈ సినిమాను, హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ప్రతి తెలుగు ప్రేక్షకుడు కొన్నేళ్ల పాటు గుర్తుంచుకుంటాడు. ఐ ఫీస్ట్ లాంటి సినిమా ఇది.' అని చెప్పారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ "గీత గోవిందం' చిత్రం తర్వాత విజయ్, పరశురామ్ కలసి వర్క్ చేసిన సినిమా ఇది. విజయ్ పాత్ర చాలా స్పెషల్‌గా ఉంటుంది. ఇరవై ఒక్క ఏళ్ల క్రితం ఏప్రిల్ 5న విడుదలైన 'దిల్' సినిమాతో నేను నిర్మాతగా మారి, దిల్‌రాజునయ్యా. మళ్లీ ఇప్పుడు అదే ఏప్రిల్ 5న 'ఫ్యామిలీ స్టార్' చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈ వేసవిలో మీకు వినోదాన్ని అందించే సినిమా ఇది. ఒక సూపర్ హిట్ చిత్రంతో మీ ముందుకు వస్తున్నాం' అని చెప్పారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/SYCbBxz లో చదవండి.



సీనియర్ సిటిజన్ మారుతిని కలసిన కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ అనూష, తదితరులు

ప్రజలందరూ ఓటును వినియోగించుకోవాలి

● మున్సిపల్ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట మార్చి 28: పట్టణంలోని ప్రజలందరూ తమ ఓటును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న పిలుపునిచ్చారు. స్థానిక నాజరుపేటలో గురువారం భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బూత్‌లెవెల్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రజలకు మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు. సీనియర్ సిటిజన్ పోచ రాజు మారుతి (105)ని దుశ్శాలువాతో సత్కరించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో తన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంటు కమిషనర్ అనూష, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఎస్ఎల్ సుబ్బారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఏ రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, వై అనుపమ, పి సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కొల్లిపర మండలం వల్లభాపురంలో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ ప్రఖర్‌జైన్, అధికారులు

ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి

● సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

కొల్లిపర, మార్చి 28: ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సబ్‌కలెక్టర్ ప్రఖర్‌జైన్ అన్నారు. గురువారం మండల పరిధిలో సమస్యాత్మక గ్రామాలైన దావులూరుపాలెం, కొల్లిపర, వల్లభాపురం, పిడపర్రు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో తగిన వసతులపై అధికారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రఖర్‌జైన్ మాట్లాడుతూ పోలింగ్‌కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఓటర్లు ఇబ్బందులు కలుగకుండా తగిన వసతులు కల్పించాలని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సబ్‌కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ రవీంద్రరెడ్డి, ఎంపీడీవో విష్ణుప్రసాద్, ఎన్నికల అధికారులు చంద్రమోహన్, పూర్ణశంకర్‌రావు, ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ల మరమ్మతులను పూర్తిచేయండి

● మున్సిపల్ కమిషనర్ శేషన్న



తాగునీరు పైపులైన్ల మరమ్మతులను పరిశీలిస్తున్న కమిషనర్ శేషన్న తదితరులు

తెనాలి, మారీసుపేట మార్చి 28: తాగునీరు పైపులైన్ల మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న అధికారులను ఆదేశించారు. పట్టణంలో వీఎస్ఆర్ కళాశాల వద్ద తాగునీరు మెయిన్ లైన్‌కు జరుగుతున్న మరమ్మతులను పరిశీలించి, తగు సూచనలుచేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను అమలు చేయండి

● హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు నాగరాజు వినతి

తెనాలి, మారీసుపేట మార్చి 28: పట్టణంలో ఎన్నికల కోడ్ సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని అసిస్టెంటు కమిషనర్ అనూషని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు నాగరాజు కోరారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ అసిస్టెంటు కమిషనర్ అనూషని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పల్నాటి నాగరాజు కలసి ఎన్నికల కోడ్ సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు రాజకీయ పార్టీల వలన గాని, కొన్ని వర్గాల వలన సమస్యలు రావచ్చన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం మణికంఠ, లిఖిత్, పణికుమార్, శివ, శ్యాం, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ అందుబాటులో ఉంటా

● ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థి పెమ్మసాని



తెనాలిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, మనోహర్ తదితరులు



టిడ్కో ఇళ్ల దుస్థితిపై మాట్లాడుతున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, మార్చి 28: తెనాలి నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా కొత్తపేటలో ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థిగా పెమ్మసాని కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఉమ్మడి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం తెనాలిలో పర్యటనకు వచ్చిన పెమ్మసాని చంద్రశేఖర్ కొత్తపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో తెనాలి ప్రాంతం అభివృద్ధిపథంలో దూసుకుపోయిందని వైసీపీ అధికారంలోకి వచ్చాక గంజాయి, అక్రమ మద్యం వంటి వాటిలో తెనాలి పేరు మారుమ్రోగుతుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీరు అందించాలన్న ఊసే పట్టలేదని మురుగు, పంట కాలవల పూడికలను సైతం పక్కన పెట్టిన రైతు ద్రోహి ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని మండిపడ్డారు. జగన్ పాలనలో రాష్ట్రం దాదాపుగా యాభై ఏళ్ల వెనక్కు పోయిందని మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకువస్తే ఇక రాష్ట్రాన్ని ఎవ్వరూ కాపాడలేరని ప్రజలందరూ గమనించి ఓటు వేయాలన్నారు. వైసీపీ దాష్టిక పాలనపై చేసిన వ్యాఖ్యలు ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నట్లు తెలిసిందని, తాను వెంటనే క్షమాపణ చెప్పానన్నారు. కాని వైసీపీకి చెందిన కొందరు నేతలు ఈ విషయాన్ని తప్పుగా వక్రీకరించి తనపై ముస్లింలకు విభేదాలు పెంచేలా అనేక విధాలుగా ప్రచారాలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి అరాచకపాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. మనోహర్ మాట్లాడుతూ జగన్ పాలనలో జనం విలవిలలాడుతున్నారని విమర్శించారు.

వ్యాపారులపై పన్నుల భారం మోపారు: పెమ్మసాని

తెనాలి రూరల్, మార్చి 28: గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసీపీ జగన్ ప్రభుత్వం వ్యాపారులపై అనేక విధాలుగా పన్నుల భారం మోపుతూ వారిని ఆర్థికంగా దెబ్బతీస్తూ వారి మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చిందని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ది తెనాలి హోటల్స్ అండ్ ఫుడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులతో ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌లు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారులపై అనేక విధాలుగా పన్నులు విధిస్తూ వైసీపీ ప్రభుత్వం పాలన సాగిచిన తీరును ఈ ఐదేళ్లలో చూశామన్నారు. చెత్తకు పన్ను, చెత్త తరలింపుకు పన్ను, పెరిగిన గ్యాస్, కరెంట్ బిల్లుల ధరలు, పర్మిషన్లకు, రెన్యూవల్స్ పేరులో ఇలా అనేక విధాలుగా వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి గమనించామన్నారు. వ్యాపారం అంటేనే భయపడే పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందని వ్యాపారులు వాపోతున్నారని ఆరోపించారు. టీడీపీ,జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. తాము అధికారం చేపట్టిన వెంటనే వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులపై కక్ష సాధింపు

గత ప్రభుత్వంలో పేదలకు నాణ్యమైన ఇల్లు ఇచ్చే ఉద్దేశంతో టిడ్కో ఇల్లు నిర్మిస్తే.. వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని లబ్ధిదారులకు అందించకుండా మూలనపెట్టి జగన్ ప్రజలపై కక్షపూరిత పాలనకు తెర తీశాడని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్‌లు ఆరోపించారు. గురువారం పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్లమనోహర్ పార్టీల శ్రేణులతో కలసి తెనాలి పూలే కాలనీలో నిర్మాణపనులు నిలిపివేసి నిరుపయోగంగా ఉన్న టిడ్కో భవన సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు పెమ్మసానిని కలిసి టిడ్కో ఇళ్ల కోసం టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించి వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని మూలనపడేసిన తీరును తెలిపారు. ఐదేళ్లలో లబ్ధిదారులను ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులకు గుర్తుచేసి ఆవేదనకు లోనయ్యారు. ప్రతి పక్షాలు పదే పదే టిడ్కోలబ్ధిదారులకోసం పోరాటాలు చేస్తుండటంతో గత్యంతరం లేక వాటిని కనీస మరమ్మతులు కూడా చేపట్టకుండా అందించారని ఆక్షేపించారు. పూలే కాలనీలో వైసీపీ అధికారం చేపట్టిన తరువాత ఒక్క ఇంచుకూడా నిర్మాణపనులు జరగకపోగా అక్కడ ఉన్న మెటీరియల్‌ను స్థానిక వైసీపీ నాయకులు అమ్ముకున్నారని ఆరోపించారు.

తెనాలిలో రోడ్ షో

తెనాలి రూరల్, మార్చి 28: తెనాలిలో గురువారం నిర్వహించిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్‌ల ఎన్నికల ప్రచారానికి పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. రోడ్డు పొడవునా వారికి మహిళలు హారుతులు ఇస్తూ పూల వర్షంతో స్వాగతం పలికారు. పలువురు పార్టీల శ్రేణులు గజమాలలు వేసి పెమ్మసాని, నాదెండ్ల నాయకత్వాన్ని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలంటూ నినాదాలతోహోరెత్తించారు. రోడ్డుపొడవునా పెమ్మసాని, నాదెండ్ల ప్రజలకు అభివాదం చేస్తూ రానున్న ఎన్నికల్లోఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్ర అభివృద్ధితోపాటు తెనాలి ప్రాంత అభ్యున్నతికి ముందుకు రావాలని కోరారు. పెద్ద సంఖ్యలో ఉమ్మడి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

గౌడ సంఘీయులతో ఆత్మీయ సమావేశం

తెనాలి రూరల్, మార్చి 28: గౌడసంఘీయుల అభ్యున్నతికి పాటుబడుతూ వారికి అండగా నిలుస్తానని గుంటూరు పార్లమెంటరీ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం తెనాలిలో ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌తో కలసి గౌడసంఘీయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాన్ను ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ హయాంలో గౌడ సంఘీయులకు అండగా నిలిచిన తీరును పెమ్మసాని వివరించారు.

డాక్టర్లతో సమావేశం

వైసీపీ పాలనలో వైద్యులపై జరిగిన దాడులు తలచుకుంటే ఎంతో ఆవేదనగా ఉందని, ఎంపీగా తాను గెలిచిన అనంతరం తనవంతుగా డాక్టర్ల అభ్యున్నతికి వారి రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టి వారికి అండగా నిలుస్తానని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులతో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్‌లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీనియర్ వైద్యులు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం

● మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్



ముస్లింల సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పెదకాకాని, మార్చి 28: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, మీ అందరి అవసరాలను టీడీపీ తీరుస్తుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. గురువారం పెదకాకాని గ్రామంలోని ముస్లింపాలెం, నగరపాలెం సదాశివకాలనీ వద్ద ప్రజానీకంతో ముఖాముఖి (కార్నర్) సమావేశంలో పాల్గొన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముస్లింపాలెంలో ఉన్న ముతవల్లిలు, మౌజన్లకు గతంలో హజరత్ బాజీ బాబా దర్గాలో ఉన్న హక్కులు పోయాయని, మరల దర్గాలో హక్కులు కల్పించాలని కోరారు. ముస్లింపాలెంకు చెందిన ఈద్గా స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం చేయాలని ఆ స్థలంలో ముస్లింలు వివాహం కోసం షాదీఖానా కట్టించాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ముస్లింలకు దుల్హన్ పథకం ఇమామ్‌లు మౌజన్లకు జీతభత్యాలు మసీదుల రిపేర్లకు నగదు, రంజాన్ తోఫా, అబ్దుల్ కలాం విదేశీ విద్య, మైనార్టీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వాలి కోరారు. పాత నగరపాలెంలో అంగన్వాడీ స్కూల్ గత ప్రభుత్వం హయాంలో మంజూరైంది కానీ ఇంతవరకు కట్టలేదు. అంగన్వాడీ స్కూల్ కట్టించాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ల టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆ ఏరియా ప్రజలకు హామీ ఇచ్చారు. సమావేశంలో గ్రామంలోని టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బజరంగ్ ఫౌండేషన్, రామ్‌కి సంస్థలపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం

పొన్నూరు వైసీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణకు చెందిన బజరంగ్ ఫౌండేషన్, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి చెందిన రామ్‌కి సంస్థలపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ స్పష్టం చేశారు. గురువారం పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో నరేంద్రకుమార్ మాట్లాడుతూ తనపై, సంగం డెయిరీపై అంబటి మురళీకృష్ణ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. వైసీపీని వచ్చే ఎన్నికల్లో బంగాళా ఖాతంలో కలపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నిష్పక్షపాతంగా పాతంగా ఉండాలని తెలిపారు. వేజెండ్ల గ్రామంలో మహిళలతో సమావేశం పెడితే అక్కడికి వచ్చిన వాళ్లకి ఫోన్లుచేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్ని బెదిరింపులకు గురిచేసినా ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పేదలకు ఇళ్లపట్టాల పంపిణీలో సైతం వివక్ష చూపించారు. వైసీపీ నేతల అనుచరులు, బినామీలే ఇళ్ల స్థలాలను దోచుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి అంబటిపై ఫిర్యాదు

పొన్నూరు టౌన్, మార్చి 28: చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇఫ్తార్ నిర్వహించటమే కాకుండా అనుమతులు లేకుండా కరపత్రాలు ముద్రించి ప్రచారం చేయటం రాజకీయ కార్యకలాపాలను ప్రభుత్వ కళాశాలలో నిర్వహించటంపైగురువారం తెలుగుదేశం పార్టీ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికలకోడ్ ఉల్లంఘనపై అంబటి మురళీకృష్ణపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు.

మృతులకు నరేంద్ర నివాళి

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), మార్చి 28: పొన్నూరు, చేబ్రోలు మండలంలో మృతులకు గురువారం మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ నివాళి అర్పించారు. చేబ్రోలు మండలం మంచాల గ్రామానికి చెందిన రావూరి వీరయ్య గురువారం రాత్రి మృతి చెందాడు. వీరయ్య మృతి సమాచారం తెలుసుకున్న నరేంద్రకుమార్ గురువారం వీరయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చెందు శ్రీరాములు, బూడపాటి శ్రీనివాసరావు, చెందు పున్నారావు, మురళీ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నిడుబ్రోలులో 14వ వార్డులో కొమిరినేని శివరామకృష్ణ గుండె పోటుతో మృతిచెందాడు. 13వ వార్డులో గాజులవర్తి దినేష్ మృతి చెందాడు. వీరిద్దరి మృతదేహాలను సందర్శించిన నరేంద్రకుమార్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి: ఎస్ఐ

తెనాలి రూరల్, మార్చి 28: రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా గ్రామస్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు అన్నారు. గురువారం రానున్న ఎన్నికల నేపథ్యంలో కేంద్రబలగాలతో మండలంలోని జాకీర్ హుస్సేన్ నగర్, హాఫ్‌పేట, ఖాజీపేట, ఎరుకలపూడి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేలా రాజకీయ నాయకులు, కార్యకర్తలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే పోలీసులకు తెలపాలన్నారు. ఓటు హక్కును తమకు నచ్చిన అభ్యర్థికివేసి గెలిపించుకునే హక్కు పౌరులుగా మనపై ఉందన్నారు. కార్యక్రమంలో రూరల్‌పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటరెడ్డి

గుంటూరు(లీగల్), మార్చి 28: గుంటూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు గురువారం జరిగిన ఎన్నికలు కోలాహలంగా సాగాయి. 1949 మంది న్యాయ వాదులకు 1605 మంది ఓటు హక్కు వినియో గించుకున్నారు. అధ్యక్షుడిగా కాసు వెంకట రెడ్డి (702) ఎన్నికయ్యారు. యంగలశెట్టి శివసూర్య నారాయణపై ఐదు ఓట్ల మెజారిటీతో వెంకటరెడ్డి గెలుపొందారు.

ఉపాధ్యక్షుడిగా బీవీ గౌరీ శంకర్(632), ప్రధాన కార్యదర్శిగా గురజాల అనూరాధ(514), సంయుక్త కార్యదర్శిగా కట్టు నరసింహమ్ (774), క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి పదవికి సయ్యద్ ఇస్మాయిల్ (700), మూడో అభ్యర్థి గండికోట శేషగిరి రావు, కోశాధికారిగా కాలే దేవదాసు(780), గ్రంథాలయ కార్యదర్శిగా పల్లే నరసింహారావు(761) విజయం సాధించారు. మూడు జూనియర్ ఎగ్జి క్యూటివ్ పదవులకు షేక్ మస్తాన్‌వలి (577), బర్మా రాజశేఖర్ (554), తోట నాగ సాయిరాం (547) విజయం సాధించారు.

లేడీ రిప్రజెంటేటివ్ పదవికి కూనిశెట్టి ప్రమీల, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులకు పసుమర్తి అంకమ్మరావు, కొమ్మినేని చంద్రశేఖర్, కొమ్మా రమేష్, ఎస్‌బీఏ యూన్సీ, లేడీ ఎగ్జిక్యూటివ్ పదవికి పులి ప్రత్యూషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మద్యం దుకాణం కాపలాదారుడి తొలగింపు

పొన్నూరుటౌన్, మార్చి 28: పొన్నూరు మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణంలో నైట్‌వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న దాసరి శివరామకృష్ణను విధుల నుంచి తొలగించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం తెలిపారు. దాసరి శివరామకృష్ణ మద్యం దుకాణంలో ఔట్‌సోర్స్ ఏజెంట్‌గా పని చేస్తూ ఇటీవల వైసీపీ లోక్‌సభ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యను కలిసి రాజకీయ ప్రచారంలో పాల్గొన్నాడు అనే ఫిర్యాదు మేరకు శివరామకృష్ణను విధులో నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు.



వర్సిటీ ఫొటోగ్రాఫర్ సునీల్ కుమార్‌ను సత్కరిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

వర్సిటీ ఫొటోగ్రాఫర్ సునీల్‌కుమార్‌కు సత్కారం

పెదకాకాని, మార్చి 28: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఫొటోగ్రాఫర్ గుత్తా సునీల్‌కుమార్‌ను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ గురువారం సత్కరించారు. ఫొటోగ్రాఫర్‌గా అంతర్జాతీయస్థాయి గుర్తింపు సాధించినందుకు సునీల్‌కుమార్‌ను అభినందించారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్ నేషనల్ డీల్ ఆర్ట్ ఫొటోగ్రాఫిక్ సంస్థ గిరిజనుల జీవనశైలిపై సునీల్ కుమార్ సమర్పించిన డాక్యుమెంటరీని పరిశీలించి ఎక్స్‌లెన్స్ అవార్డ్‌ను ప్రకటించింది. ఈ సందర్భంలో రెక్టార్ పి.వర ప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, వర్సిటీ అధికారులు, జర్నలిజం విభాగాధి పతి జి.అనిత, ప్రొఫెసర్ సంధ్య, ప్రొఫెసర్ ఉదయకుమార్ తదితరులు సునీల్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో లక్ష్మీకుమారి

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

● ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ లక్ష్మీకుమారి

పొన్నూరు టౌన్, మార్చి 28: ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ లక్ష్మీకుమారి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే అనేక బృందాలను ఏర్పాటుచేసి రాజకీయపార్టీల కార్యకలాపాలపై నిఘా ఉంచినట్లు చెప్పారు. ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు, సమావేశాల నిర్వహణకు సువిధాయాప్ ద్వారా అనుమతులు ఇస్తున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రచారాలు నిర్వహించే సమయంలో షాడో పార్టీలననుసరించి సమావేశాలకు అయ్యే ఖర్చులను లెక్కించి నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న వ్యయాన్ని పార్టీల ఖర్చులో నమోదు చేస్తున్నట్లు వివరించారు. త్వరలోనే పోలింగ్‌పై ఓటర్లకు అవగాహన కల్పించే బృందాలని నియమిస్తున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రలోభాలు, భయభ్రాంతులకు గురి చేయటం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్నికల సహాయ అధికారులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1.శ్రీ గొట్టిపాటి దేవేంద్ర కుమార్ (ఋణగ్రహీత)**, తండ్రి : అరుణాచలం, ఫ్లాట్ నెం.104, గ్రౌండ్ ఫ్లోర్, EMGEE MANOR, కొరిటెపాడు గ్రామం, సదాశివ నగర్, జయప్రదాంబ కాలేజ్ దగ్గర, 3వ లేన్, విద్యా నగర్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు. **2. శ్రీమతి గొట్టిపాటి హిమబిందు (సహ-ఋణగ్రహీత)**, భర్త : దేవేంద్ర కుమార్, ఫ్లాట్ నెం.104, గ్రౌండ్ ఫ్లోర్, EMGEE MANOR, కొరిటెపాడు గ్రామం, సదాశివ నగర్, జయప్రదాంబ కాలేజ్ దగ్గర, 3వ లేన్, విద్యా నగర్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు. వారు **తేది.31-10-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.27,80,797/-** (అక్షరాల ఇరవై ఏడు లక్షల ఎనభై వేల ఏడు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 01-11-2023న రిజిస్టరు పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 & 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.28-03-2024న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-10-2023** నాటికి చెల్లించవలసిన **రూ.27,80,797/-** (అక్షరాల ఇరవై ఏడు లక్షల ఎనభై వేల ఏడు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) మరియు **తేది.01.11.2023** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ : గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్-డిస్ట్రిక్ట్, గోరంట్ల పంచాయితీ పరిధి, వార్డు నెం.11, డి.నెం.63, కొరిటెపాడు గ్రామం, సదాశివ నగర్, జయప్రదాంబ కాలేజ్ దగ్గర, 3వ లేన్, విద్యా నగర్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని 1967.55 చ॥గ॥లు విస్తీర్ణంలో నిర్మించిన ' EMGEE MANOR ' అను పేరు గల అపార్ట్‌మెంట్ యావత్తు ఆస్తి. **అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు:** జయప్రదాంబ కాలేజ్ యొక్క ఆస్తి - 129'.6", **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు - 136'.6", **పడమర :** 30' వెడల్పు రోడ్డు - 129'.6", **ఉత్తరం:** 40' వెడల్పు రోడ్డు - 137'.0".

షెడ్యూలు-బి : పైన తెలిపిన1967.25 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 2వ విక్రేతల వాటా అనగా డెవలపర్స్ వాటా మొత్తంలో 98.37 చ॥గ॥లు లేదా 82.25 చ॥మీ॥ల అవిభాజ్యపు, అనిర్దేశ్యపు మరియు విడదీయరాని వాటాలో 2900 చ॥అ॥ల ప్లింత్ ఏరియాలో, కామన్ ఏరియాలు మరియు పైన తెలిపిన వాటా స్థలంతో సహా., ' EMGEE MANOR ' యొక్క క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.104 ఆస్తి శ్రీ గొట్టిపాటి దేవేంద్ర కుమార్, తండ్రి : లేటు అరుణాచలం మరియు శ్రీమతి గొట్టిపాటి హిమబిందు, భర్త : దేవేంద్ర కుమార్ గార్లకు చెందినది.(రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2224/2013, తేది.28.03.2013 ప్రకారం) **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.103నకు మధ్యగల ఓపెన్ టు స్కై మరియు ఉమ్మడి మెట్లు, **దక్షిణం:** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.102నకు మధ్యగల ఓపెన్ టు స్కై, **పడమర :** గ్రౌండ్ లోని ఓపెన్ ఏరియా, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డుకు ఆనుకొని ఉన్న గ్రౌండ్ లోని ఓపెన్ ఏరియా.

తేది : 28-03-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విజయవాడ